www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
19.03.2024
సంపుటి:2 సంచిక:156

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

## నా మాటలు వక్రీకరించారు



- నేను మాట్లాడేది సత్యమని మోడీకి తెలుసు
- అందుకే తప్పడు ప్రచారం చేస్తున్నారు
- ఈడీ, సీబీఐ లాంటి వంటి గురించి నేను మాట్లాడా
- బడాబాబులకు సాయం చేస్తున్న మోడీ.. రైతులకు రుణమాఫీ ఎందుకు చేయరు?
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

..మిగతా 2 లో

## తెలంగాణ గవర్నర్ రాజీనామా



- రాష్ట్రపతికి రిజైన్ లెటర్‌ను పంపిన తమిళిసై
- చెన్నై సెంట్రల్ నుంచి బీజేపీ ఎంపీగా పోటీ?
- రాష్ట్రంలో నాలుగేండ్ల పాటు విధులు
- త్వరలో కొత్త గవర్నర్ నియామకం
- ఇన్‌చార్జిగా వ్యవహరించనున్న ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్

"తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా ఆమె రిజైన్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. తమిళనాడుకు చెందిన తమిళిసై.. ఈసారి ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. చెన్నై సెంట్రల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసేందుకు గానూ.. రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పోస్టుకు ఆమె రాజీనామా చేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
తమిళిసై పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేస్తారనే ప్రచారం ఎప్పటినుంచో సాగుతోంది. తన సొంత రాష్ట్రం తమిళనాడు నుంచి బరిలో దిగేందుకు ఆమె ఆసక్తి చూపుతున్నారనే వార్తలు వచ్చాయి. చెన్నై సెంట్రల్‌లో లేదా తూత్తుకుడి నుంచి ఆమె పోటీ చేయనున్నట్లు ప్రచారం జరిగింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆమె తూత్తుకూడి నుంచి పోటీచేసి డీఎంకే అభ్యర్థి కనిమొళి చేతిలో ఓడిపోయారు. 2006 నుంచి తమిళిసై ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నా.. ఇంత వరకూ ఒక్కసారి కూడా విజయాన్ని అందుకోలేకపోయారు.వృత్తి రీత్యా గైనకాలజిస్ట్ అయిన తమిళిసై బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 1999లో ఆ పార్టీలో చేరారు. తమిళనాడులో బీజేపీ బలోపేతం కావడంలో ఆమె పాత్ర కీలకమైంది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షురాలిగా, జాతీయ కార్యదర్శిగా పలు పదవులను నిర్వహించారు. 2006 ఎన్నికల్లో రామనాథపురం నియోజవర్గం నుంచి తొలిసారి ఆమె అసెంబ్లీకి పోటీ చేయగా ఓటమి ఎదురైంది. 2009 లోక్‌సభ ఎన్నికల్లో నార్త్ చెన్నై నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి మరోసారి ఓడిపోయారు. 2011 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో వేళచ్చేరి నుంచి పోటీచేసి నాలుగో స్థానానికి పరిమితమయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి నేతృత్వంలో తూత్తుకుడి నుంచి పోటీ చేయగా.. మరోసారి కూడా ఓటమి ఎదురయ్యింది. అనంతరం 2019లోనే తెలంగాణ గవర్నర్‌గా నియామకమయ్యారు. పుదుచ్చేరి ఇన్‌చార్జి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ కేంద్రం అదనపు బాధ్యతలను అప్పగించింది. తెలంగాణ గవర్నర్‌గా నియామకం అయిన తొలినాళ్లలో కేసీఆర్ ప్రభుత్వంతో సఖ్యతతోనే ఉన్న తమిళిసై ఆ తర్వాత తన నిర్ణయాలతో ప్రభుత్వానికి దూరమైంది. కేసీఆర్ ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించడం లేదని బహిరంగంగానే విమర్శించింది. ప్రభుత్వం పంపిన వివిధ బిల్లులను తిప్పి పంపటంతో పాటు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి అభ్యంతరం చెప్పారు. అలా గవర్నర్‌కు ప్రభుత్వానికి మధ్య గ్యాప్ ఏర్పడింది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా.. రేవంత్ ప్రభుత్వంతో ఆమె సఖ్యతగానే మెలిగారు.అయితే గత కొంత కాలంగా ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేశారు. ఈమేరకు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్‌తో మాట్లాడారు కూడా. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గాను గవర్నర్ పదవికి రాజీనామా చేసినట్లు తెలిసింది. చెన్నై సెంట్రల్ లేదా తుత్తూకూడి నుంచి ఆమెను అభ్యర్థిగా బరిలోకి దింపాలని బీజేపీ హైకమాండ్‌కూడా యోచిస్తున్నట్లు తెలిసింది. తమిళిసై గవర్నర్‌గా రాజీనామా చేయడంతో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌గవర్నర్‌అబ్దుల్ నజీర్‌ను ఇన్‌చార్జి గవర్నర్‌గా నియమించింది.



## నేనూ కేసీఆర్ లెక్కనే..

### మాట ఇస్తే మడమతప్పను

- లోక్ సభ ఎన్నికల కోసం పొత్తు పెట్టుకున్నాను
- పొత్తు రద్దు చేసుకోవాలని మాయవతి ఒత్తిడి చేశారు
- అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరాను : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తరహాలోనే ప్రవీణ్ కుమార్ సైతం మడమ తప్పడని.. మాట ఇస్తే కట్టుబడి ఉండాల్సిందేనని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు కేసీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఎస్పీకి చెందిన నేతలు కారెక్కారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బలమైన తెలంగాణ వాదానికి బహుజన వాదం కలిస్తే బాగుంటుందని లోక్‌సభ ఎన్నికల కోసం పొత్తు కుదుర్చుకున్నట్లు తెలిపారు. పొత్తు రద్దు చేసుకోవాలని బీఎస్పీ అధినేత్రి మాయావతి ఒత్తిడి తెచ్చారన్నారు. అయితే, ఇది తనకు ఇష్టం లేదన్నారు. కేసీఆర్ మాదిరి ప్రవీణ్‌కుమార్ కూడా మడమ తిప్పడని.. మాట ఇస్తే మాటకు కట్టుబడి ఉండాలనే బీఆర్ఎస్‌లో చేరేందుకు నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. నీది పాలమూరే.. నాది పాలమూరే అనుకుంటూనే రేవంత్‌రెడ్డి తనను బెదిరించే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నేను గొర్రెలమందలో ఓ గొర్రెను కాలేను.. మా కార్యకర్తలు ఆర్థికంగా పేదలు కావచ్చు.. కానీ సైద్ధాంతికంగా పేదలు కాదన్నారు. నలుమూలలు తిరిగి బహుజన వాదాన్ని ప్రచారం చేస్తామని.. వీళ్లందరినీ రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జితేందర్ రెడ్డి బాగోతం బయటపెడతా

- రంజిత్ రెడ్డిది కూడా..
- సిద్ధాంతాల గురించి మాట్లాడే అర్హత జితేందర్ రెడ్డికి ఉందా?
- ఆర్థిక లబ్ధి కోసం వారిద్దరూ పార్టీలు మారారు
- బీజేపీ నేత రఘునందన్ రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
జితేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి కంపెనీల బాగోతం బయటపెడుతామని బీజేపీ నేత, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందర్‌రావు అన్నారు. ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో రాజకీయాలతో పాటు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన జితేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని.. సమీకరణల మేరకు నేతలు పార్టీలు మారుతున్నారన్న ఆయన.. జితేందర్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఆయనకు సిద్ధాంతం గురించి మాట్లాడే అర్హత జితేందర్‌రెడ్డికి ఉందా? అంటూ ప్రశ్నించారు. కుమారుడికి సీటిస్తే సిద్ధాంతం ఉంటుంది.. సీటు ఇవ్వకపోతే ఉండదా? అంటూ మండిపడ్డారు. త్వరలోనే జితేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి బాగోతాలను బయటపెడతామన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పార్టీలు మారామని చెప్పడంలో వాస్తవం లేదని.. ఆర్థిక లబ్ధి కోసమే పార్టీలు మారారని విమర్శించారు. జితేందర్‌రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వకపోతే సిద్ధాంతం లేదా? అంటూ నిలదీశారు. మునుగోడు ఎన్నికల సమయంలో

..మిగతా 2 లో

## ప్రజల భావోద్వేగాలతో .. బీఆర్ఎస్ ఆడుకుంది

- కాంగ్రెస్ కు ఏటీఏమ్‌లా తెలంగాణ
- తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టిస్తరు
- దేశ ప్రదాని నరేంద్ర మోదీ
- వికసిత్- భారత్‌కోసం తెలంగాణ ప్రజలు పనిచేయాలి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
'తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారు. ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోయిందని ప్రధాని నరేంద్రమో అన్నారు. తెలంగాణలో బీజేపీ క్రమంగా బలపడుతోందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు. కాగా, జగిత్యాలలో బీజేపీ విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ..'మే 13న తెలంగాణ

..మిగతా 2 లో



## మూడురోజులు వడగండ్లు

- తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షా లు
- హెచ్చరికలు జారీ చేసిన ఐఎండీ
- ఆరెంజ్ అలెర్ట్ జారీ

**విశాలభారతి,హైదరాబాద్:**
తెలంగాణలో పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల ఈదురుగాలులతో వానలు పడుతున్నాయి. మరికొన్ని చోట్ల వడగండ్లు పడడంతో రైతాంగానికి తీవ్ర నష్టం కలుగుతున్నది. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల మూడురోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు పడే సూచనలున్నాయని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.
సోమవారం నుంచి మంగళవారం వరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం,

..మిగతా 2 లో

## ఆప్ నేతలతో కలిసి కవిత కుంభకోణం

- ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ప్రకటన
- 245 ప్రాంతాల్లో సోదాలు
- ఆప్‌కి కవిత రూ.100 కోట్లు చెల్లింపు
- ఈడీ సంచలన ప్రకటన



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ప్రెస్‌నోట్ విడుదల చేసింది. ఇప్పటి వరకు ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, ముంబయి సహా 245 ప్రాంతాల్లో సోదాలు చేసినట్లు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు 15 మందిని అరెస్టు చేశామన్న ఈడీ, రూ.128.79 కోట్ల నగదు సీజ్ చేశామని ప్రెస్‌నోట్‌లో తెలిపింది. సిసోదియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్ సహా 15 మందిని అరెస్టు చేశామన్న ఈడీ, హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో ఈ నెల 15న సోదాలు చేశామని వెల్లడించింది. సోదాల సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించారని తెలిపింది.
ఆప్ నేతలతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ పేర్కొంది. ఆప్ నేతలతో కలిసి కవిత ఢిల్లీ మద్యం కుంభకోణానికి తెరలేపారన్న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్,

..మిగతా 2 లో

## ప్రతి మహిళకు కాంగ్రెస్ 7500 బాకీ

- ఇవాళ్టికి కాంగ్రెస్ వచ్చి 100 రోజులు
- మహాలక్ష్మి పథకం మహా మోసం
- కల్యాణలక్ష్మి తులం బంగారం ఎప్పుడు ఇస్తారు
- ఎమ్మెల్యే హరీశ్‌రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలోని ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం7500 రూపాయలు బాకీ పడిందని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇచ్చి మహాలక్ష్మలను చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఇవాళ మహాలక్ష్మి పథకం మహా మోసంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు.. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో చేసిన మోసాలను నిలదీశారు. 'ఇవాల్టికి కాంగ్రెస్ పాలన వచ్చి 100 రోజులు పూర్తయ్యింది.. అంటే మూడు నెలలు నిండి నాలుగు నెలలు నడుస్తున్నాయి. అంటే మూడు నెలలకు లెక్కేసుకున్నా.. ఈ రాష్ట్రంలో ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7500 బకాయి పడింది' అని హరీశ్‌రావు అన్నారు. బకాయి పడ్డ 7500 రూపాయలను మా అక్కాచెల్లెళ్లకు చెల్లించిన తర్వాతనే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని మండిపడ్డారు. ఏ మొహం పెట్టుకుని ఓటు అడుగుతారని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్ల రేషన్ కార్డుదారులు

..మిగతా 2 లో

## జంపింగ్స్ టైమ్!

### అటోళ్లు ఇటు.. ఇటోళ్లు అటు..

- అధికార కాంగ్రెస్‌లో ఎంపీ, ఎమ్మెల్యేలు క్యూ..
- బీఆర్ఎస్ వలలేసి పట్టినా .. ఆగని జిలానీలు..
- రాజకీయ వలసలతో హీటెక్కిన రాష్ట్ర రాజకీయం
- రివర్స్‌గేర్.. బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ స్టేట్‌చీఫ్
- పార్టీ మారే వారందరిదీ గురువింద సామెతేనా..!
- ఫిరాయింపులతోనే అధికారం నిలబడుతుందా?



"తెలంగాణలో మూడో అసెంబ్లీ ఎలక్షన్స్ తర్వాత కూడా రాజకీయ వలసలకు గేట్లు తెరుచుకున్నాయి. 'ఎత్తరా గేట్లు.. మార్చరా కండువా' .. అన్నట్లు నాడు బీఆర్ఎస్‌లోకి వరద పోటెత్తగా.. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి అదే తరహాలో వరద షురూ అయ్యింది. నాడు పార్టీ ఫిరాయింపులు తప్ప అన్నవాళ్లే.. ఇప్పుడు తప్పదంటున్నారు.. అప్పుడు రైట్ అన్న వాళ్లే ఇప్పుడు 'రెస్పెక్టెడ్ సర్‌యాక్షన్ ప్లీజ్' అంటూ స్పీకర్ వద్దకు పరుగులు తీస్తున్నారు. వలసలతోనే.. అధికారం నిలబడుతుందా? జంపింగ్‌జిలానీలందరిదీ గురువింద సామెతేనా? అన్న చర్చ మొదలైంది.

..మిగతా 2 లో

# మూడురోజులు వడగండ్లు

**మొదటిపేజీ తరువాయి**

నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మంగళవారం నుంచి బుధవారం వరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్లు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 20 నుంచి 21 ఉదయం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఓ వైపు ఎండలతో జనం అల్లాడుతుండగా.. పలుచోట్ల ఆకాశం మేఘావృతమై చల్లగా మారడంతో జనం ఊపిరిపీల్చుకుంటున్నారు. మరో వైపు అకాల వర్షాలకు రైతులకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. పలుచోట్ల మామిడి, జామకాయలు నేలరాలుతున్నాయి. మక్క, జొన్న పంటలు దెబ్బతింటున్నాయి.

# జితేందర్ రెడ్డి బాగోతం బయటపెడతా

**మొదటిపేజీ తరువాయి**

తనవెవరూ కొనలేరన్న జితేందర్‌రెడ్డి ఎంతకు అమ్ముడుపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ లబ్ధి కోసం రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లారో చెప్పాలన్నారు. రెండు కంపెనీలు, అక్రమ నిర్మాణాలపై విచారణ జరగాలని.. అక్రమ నిర్మాణాలపై న్యాయపోరాటం చేస్తామన్నారు. త్వరలో ఐటీ, ఈడీ అధికారులను సంప్రదిస్తామని స్పష్టం చేశారు.

# ప్రతి మహిళకు కాంగ్రెస్ 7500 బాకీ

**మొదటిపేజీ తరువాయి**

ఉన్నారని.. కనీసం వారికి ఇచ్చినా కూడా దాదాపు ఈ మూడు నెలల్లో 7500 కోట్లు మహిళలకు చేరేవని అన్నారు. అంటే ఈ రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లకు రూ.7500 కోట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు.మహిళలను మోసం చేసింది కాకుండా ఏ మొహం పెట్టుకుని మహిళా సదస్సు పెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. మిమ్మల్ని బిందెలు పట్టుకుని మళ్లీ రోడ్ల మీదకు తెచ్చినం.. మీకు 2500 ఇవ్వకుండా మోసం చేసినం.. అని మహిళా సదస్సు పెట్టారా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర మహిళలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. మహిళలకు రూ.2500 ఇస్తామని మ్యానిఫెస్టోలో మొదటి హామీగానే పేర్కొన్నారని.. దీనిపై బాండ్ పేపర్ కూడా రాసిచ్చారని గుర్తు చేశారు. బాండ్ పేపర్ మీద రాసివ్వడం అంటే ఒక నమ్మకం కల్పించడమని తెలిపారు. కానీ బాండ్ పేపర్ మీద రాసిచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేస్తే ఇది చీటింగ్ కాదా? అని అన్నారు. మీపై ఎందుకు చీటింగ్ కేసు నమోదు చేయవద్దని ప్రశ్నించారు. ప్రతి మహిళకు ఈనాడు కాంగ్రెస్ పార్టీ 7500 బాకీ పడిందని పునరుద్ఘాటించారు.

# ఆప్ నేతలతో కలిసి కవిత కుంభకోణం

**మొదటిపేజీ తరువాయి**



ఆమ్ ఆద్మీ పార్టీకి కవిత రూ.100 కోట్లు చెల్లించారని పేర్కొంది. కేజ్రీవాల్, సిసోదియాతో కలిసి కవిత కుట్ర పన్నారన్న అధికారులు, 202122 ఏడాదిలో మద్యం కుంభకోణానికి పాల్పడ్డారని వెల్లడించారు. మద్యం పాలసీని నిబంధనలకు విరుద్ధంగా రూపొందించారని, హోల్‌సేల్ డీలర్ల నుంచి వచ్చిన డబ్బును వాటాలుగా పంచుకున్నారని తెలిపారు. ఒక నేరాభియోగ పత్రం, 5 అనుబంధ పత్రాలు దాఖలు చేసినట్లు స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా, ఈ కేసులో ఈ నెల 15న అరెస్టై, ఈడీ అధికారుల కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సర్వోన్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే, తనను అరెస్ట్ చేశారని పిటిషన్ దాఖలు చేశారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీ చేయబోమని కోర్టుకు చెప్పి, తనను అక్రమంగా అరెస్టు చేశారని పిటిషన్లో పేర్కొన్నారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి, దర్యాప్తు సంస్థపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది సోమవారం ఆన్లైన్లో సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు.



# టెన్త్ ఎగ్జామ్స్ రాసే స్టూడెంట్లకు ఆటో ఏర్పాటు

- **"సోల్జర్ ఆఫ్ కలామ్ ఫౌండేషన్" చేయూత**
- **అభినందించిన హెడ్‌మాస్టర్, గ్రామస్తులు**

**పాలకుర్తి, విశాల భారతి:**

కొండాపురం జడ్పీ హైస్కూల్‌లో టెన్త్ క్లాస్ చదువుతున్న స్టూడెంట్లు.. రాయపర్తిలోని ఎగ్జామ్ సెంటర్ వెళ్లడానికి ''సోల్జర్ ఆఫ్ కలామ్ ఫౌండేషన్'' ఆధ్వర్యంలో ఆటో సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అన్ని ఎగ్జామ్స్ రాసేందుకు వీలుగా సౌకర్యాన్ని కల్పించామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్‌మాస్టర్ నిర్వాహకులను అభినందించి స్టూడెంట్లకు మనోధైర్యాన్ని ఇచ్చి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మెంబర్లు ఎర్రబెల్లి నరేందర్ రావు, ఎండీ ఖదీర్, రాదారపు రాజు, ఎండీ ఖాదర్ పాషా, కొండ యాకయ్య, అనబత్తుల నరేశ్, సోమయ్య, రాసాల రామమూర్తి, తేరాల చిన్న రాజు, కోల రాకేశ్, ఆనబత్తుల ముకేశ్, రెడ్డబోయిన మురళి, కుమ్మరి కుంట్ల యాకాంబ్రం పాల్గొన్నారు.

# నా మాటలు వక్రీకరించారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తన మాటలను ప్రధాని మోడీ వక్రీకరించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 'శక్తి'పైనే తమ పోరాటం అంటూ చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ వక్రీకరించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అవి ఏ మతపరమైనవి కావని.. కేవలం అధర్మం, అవినీతి, అసత్యాల గురించేనని క్లారిటీ ఇచ్చారు. ఈసందర్భంగా ప్రధానిపై విరుచుకుపడిన ఆయన మోదీ వేసుకున్న 'ముసుగు పవర్'ను ఉద్దేశిస్తూ తాను అలా మాట్లాడానన్నారు.

'నా మాటలు మోదీకి ఇష్టముండదు. వాటిని వక్రీకరిస్తూ ఏదోవిధంగా అర్థాలు మార్చేందుకు ప్రయత్నిస్తుంటారు. ఎందుకంటే నేను మట్లాడేవి గంభీరమైన వాస్తవాలని వారికి తెలుసు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను పేర్కొన్న 'శక్తి'.. మోదీ వేసుకున్న ముసుగు గురించేనన్నారు. దానిపైనే తాము పోరాడుతున్నామని చెప్పారు. సీబీఐ, ఈడీ, ఈసీ, మీడియాతోపాటు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేసే శక్తి వారికుందన్నారు. కొన్ని వేల రూపాయల రుణాలను చెల్లించలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే.. రూ.వేల కోట్ల విలువైన బ్యాంకు రుణాలను ప్రధాని మాఫీ చేస్తున్నారని ఆరోపించారు.

ఇదిలాఉంటే, 'శక్తి'ని నాశనం చేస్తామంటూ కొందరు సవాళ్లు విసురుతున్నారని, తాను వాటిని స్వీకరిస్తున్నట్లు రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ స్పందించారు. జగిత్యాలలో (తెలంగాణ) జరిగిన భాజపా 'విజయ సంకల్ప సభ'లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతల ప్రకటనలను తిప్పికొట్టారు. ఈ దేశంలోని ప్రతి మహిళ, కుమార్తె ఆ శక్తి స్వరూపమేనని.. దానిని నాశనం చేస్తామని విపక్ష కూటమి మేనిఫెస్టోలో పెట్టుకున్నారని దుయ్యబట్టారు. సవాల్‌కు సిద్ధమంటూ మోదీ చెప్పడంపై రాహుల్ ఇలా స్పందించారు.





# పార్లమెంట్ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలి

- **కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి**
- **ఝాన్సీరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన 25 కుటుంబాలు**
- **కొత్త పాత లేకుండా కార్యకర్తలను కాపాడుకుంటామని పిలుపు**

**పాలకుర్తి, విశాల భారతి:**



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ సత్తా చాటాలని, పార్టీ అభ్యర్థికి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండలం కొండూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 25 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని కొండూరు గ్రామ పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల కేశవ రెడ్డి, గుగులోత్ సోమన్న, దేవేందర్, ఎస్ఎంసీ చైర్మన్లు కర్ర ప్రవీణ్ రెడ్డి, మండల సతీశ్, వార్డు సభ్యులు కర్ర సంధ్య, రవి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి ... మాట్లాడుతూ.. మీ అందరికీ నియోజకవర్గ ఆడబిడ్డలుగా ఎల్లవేళలా మీకు తోడు నీడగా ఉంటానన్నారు. కొత్తగా పార్టీ చేరికలపై నాయకులు, కార్యకర్తలు, ఆందోళన చెందొద్దని సూచించారు. అందరూ యశస్వినీ ఝాన్సీరెడ్డి కుటుంబ సభ్యులేనని, అందరినీ కాపాడుకుంటామని పిలుపునిచ్చారు. మా విజయంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీ ప్రతిష్టను కాపాడాలని కోరారు. ఎవరైనా హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని ఝాన్సీ రెడ్డి సూచించారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రత్యర్థులు మనపై ఎత్తులపై ఎత్తులు వేస్తున్నారు. వాటిని తిప్పికొట్టి పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. చేరికలు కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చి అభివృద్ధికి దోహదపడతాయనే తప్ప, పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు, అన్యాయం చేయడం కోసం ఏ మాత్రం కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షుడు, వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మినర్సింహ్మాస్వామి కల్యాణానికి రండి**

వానకొండ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవ శుభ ఆహ్వానం పత్రికను నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డికి గ్రామ కొత్త కమిటీ, గ్రామస్తులు అందజేశారు. దేవురుప్పల మండలం కడవెండి గ్రామంలో వానకొండ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 25న జరుగు స్వామి వారి కల్యాణోత్సవానికి రావాల్సిందిగా.. ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కోరారు. ఆహ్వానాన్ని అందించిన వారిలో.. దేవాలయ కొత్త కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు బీటుకూరి సంపత్ కుమారచార్యులు, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు పెద్ద రమేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గంగరబోయిన మల్లయ్య, కమిటీ బాధ్యులు ఉన్నారు.

# ప్రజల భావోద్వేగాలతో .. బీఆర్ఎస్ ఆడుకుంది

**మొదటిపేజీ తరువాయి**



ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారు. వికసిత్ భారత్ కోసం తెలంగాణ ప్రజలు ఓటు వేయబోతున్నారు. తెలంగాణలో బీజేపీ క్రమంగా బలపడుతోంది. మాల్కాజ్‌గిరిలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తెలంగాణ ప్రజలు అబ్ కీ బార్.. 400 పార్ అంటున్నారు. మొన్ననే లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. గడిచిన మూడు రోజుల్లో రెండు సార్లు తెలంగాణకు వచ్చాను.

దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం. భారత్ అభివృద్ధి చెందితే తెలంగాణలో కూడా అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్‌పై ప్రజలకు ఉన్న ఆగ్రహం అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడింది. తెలంగాణను దోచుకున్న వాళ్లను మేము వదిలిపెట్టం. మాకు అధికారం కంటే ప్రజా సంక్షేమం ముఖ్యం. తెలంగాణలో ఎన్నో వేల కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. తెలంగాణలో బీజేపీ అధికారంలో ఉంటే.. రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. తెలంగాణలో బీజేపీకి ఎన్ని సీట్లు ఎక్కువ వస్తే.. నాకు అంత శక్తి వస్తుంది. పసుపు రైతులను బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు. బీజేపీ ప్రభుత్వం పసుపు రైతులకు ఎంతో మేలు చేసింది.

ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుంది. పదేళ్లపాటు బీఆర్ఎస్ తెలంగాణను దోచుకుంది. తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుంటోంది. ఇప్పుడు కాంగ్రెస్.. తెలంగాణను ఏటీఎంలా మార్చుకుంటోంది. బీఆర్ఎస్‌పై అవినీతి ఆరోపణలు చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఆ ఫైల్స్‌ను పక్కన పెడుతోంది. కాళేశ్వరం అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి. లిక్కర్ స్కామ్‌లోనూ బీఆర్ఎస్ కమీషన్లు తీసుకుంది. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ దర్యాప్తు చేయడం లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు నన్ను దూషించడమే పనిగా పెట్టుకున్నాయి. కాళేశ్వరంలో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడింది. ఇక్కడ దోచిన డబ్బును కుట్రలకు వాడుతున్నారు. తెలంగాణ నుంచి డబ్బులు ఢిల్లీలో కుటుంబ పార్టీ పెద్దలకు వెళ్తున్నాయి. దేశంలో జరిగిన స్కామ్‌లన్నింటికీ కుటుంబ పార్టీలే కారణం.

శివాజీ మైదానంలో రాహుల్ గాంధీ.. తన పోరాటం శక్తికి వ్యతిరేకం అని చెప్పారు. శక్తిని వినాశనం చేసేవాళ్లకు.. శక్తికి పూజ చేసే వాళ్లకు మధ్య పోరాటం జరగబోతుంది. నాకు ప్రతీ మహిళా.. ఒక శక్తి స్వరూపంలా కనిపిస్తుంది. శక్తిని ఖతమ్ చేస్తామన్న రాహుల్ గాంధీ ఛాలెంజ్‌ను నేను స్వీకరిస్తున్నాను. చంద్రయాన్ విజయవంతమైన ప్రాంతానికి కూడా శివశక్తి అని పేరు పెట్టాను. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో.. జూన్ నాలుగో తేదీన తెలుస్తుంది. నేను భారతమాతకు పూజారిని' అంటూ కామెంట్స్ చేశారు.

# చేవెళ్ల ఎంపీ సీటు రూ. 100 కోట్లకు బేరం

- **రంజిత్ రెడ్డి ఎవరో జనాలకు తెలియదు**
- **బీఆర్ఎస్ పార్టీ ఎంపీ సీటు ఇచ్చి గౌరవించింది**
- **ప్రస్తుతం రాజకీయాల్లో 90 శాతం మంది పార్టీలు మారుతున్న వాళ్లే**
- **జెండాలు మోసినోళ్లకు గుర్తింపు లేకుండా పోతున్నది**
- **బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి**

**విశాలభారతి, హైదరాబాద్:**



చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంజిత్ రెడ్డి తన స్వార్థం కోసం కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి.. కాంగ్రెస్‌లో చేరారని ధ్వజమెత్తారు. చేవెళ్ల ఎంపీ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్ముకుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుకుంటున్నట్లు తెలిసిందని కార్తీక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ భవన్‌లో పటోళ్ల కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజకీయాల్లో అవకాశాలు, అవసరాల కోసం పార్టీలు మారుతుంటారు. ఇవాళ దేశ రాజకీయాల్లో ఉన్న 90 శాతం మంది నాయకులు పార్టీలు మారుతున్న వారే. ఇది సర్వ సాధారణం. మోసం, దగా, నయవంచన, వెన్నుపోటు పొడిచే వారి గురించి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేవెళ్ల నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేశారు. ఇదంతా ఆయన గురించే. ఐదేండ్ల కిందట మా ప్రాంతానికే కాదు.. రాష్ట్రానికి ఆయన ఎవరో తెలియని వ్యక్తి. ఆయన కరీంనగర్ వ్యక్తి అయినప్పటికీ.. పార్టీకి అండగా ఉన్నాడని చెప్పి, కేసీఆర్ చేవెళ్లలో అవకాశం ఇచ్చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు రంజిత్ రెడ్డిని ఎంపీగా గెలిపించాం. మా ప్రాంతం వ్యక్తి కాకపోయినా కూడా మా ప్రాంతం ఆయనను గౌరవించింది. నాయకత్వం కూడా గౌరవించింది అని కార్తీక్ రెడ్డి తెలిపారు. రంజిత్ రెడ్డిని ఒక నాయకుడిగా తీర్చిదిద్దింది కేసీఆర్ అని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. రంజిత్ రెడ్డి తన కేరీర్ గ్రోత్‌లో కేసీఆర్ పాత్ర ఉందని పలుమార్లు చెప్పారు. తెలంగాణ ప్రాంతానికి ఒక పౌల్ట్రీ అసోసియేషన్ ఉండాలని, దానికి రూపకల్పన చేసింది కూడా కేసీఆరే. ఆ అసోసియేషన్‌కు రంజిత్ రెడ్డిని ప్రెసిడెంట్‌ను చేసింది కూడా కేసీఆరే. కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండాల్సింది పోయి పార్టీని వీడడం ఎంత వరకు సమంజసం. అవకాశాలు, స్వార్థాల కోసం ఈ నయవంచన అవసరమా..? అని పటోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. చేవెళ్ల పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్మేసిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. జెండాలు మోసి పార్టీని నిలబెట్టిన వారికి ఫలితం లేకుండా పోతుందని స్థానిక నాయకత్వం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు మూటలతో పార్టీ టికెట్లు, కార్యకర్తలను మీ వెంట తిప్పుకోవచ్చు. డబ్బు మూటలతో ప్రజలను కొనలేరు, ఓట్లను కొనలేరు. చేవెళ్ల ప్రాంత ప్రజలు మిమ్మల్ని తప్పకుండా ఓడగొడుతారని రంజిత్ రెడ్డిపై పటోళ్ల కార్తీక్ రెడ్డి నిప్పులు చెరిగారు.



# ఎండినపొలాలు చూస్తుంటే కన్నీళ్లొస్తున్నాయి

- **ఒక్క మంత్రి అయినా కన్నెత్తి చూస్తున్నారా?**
- **కోమటిరెడ్డి, ఉత్తమ్ ఎక్కడికి పోయారు**
- **ఏ పల్లెకు వెళ్లిన ఎండిన పంట పొలాలే**
- **ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



పంటలు ఎండిపోయి రైతులు బోరున విలపిస్తున్నా పట్టించుకోని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తున్నదని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. నల్ల గొండ మండలం అన్నపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో కలిసి ఎండిన పంట పొలాలను, నిమ్మ తోటలను పరిశీలించారు. అన్నదాతలతో ముచ్చటించి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీ ప్రాజెక్టు కింద నీరు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాగార్జునసాగర్ ఆయకట్టులో కూడా ఎగువ ఉన్న నారాయణపురం, ఆల్మట్టి డ్యామ్‌ల నుంచి నీటిని తెప్పించి రైతులకి అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్లినా ఎండిన పంట పొలాలే దర్శనమిస్తున్నాయని, పెట్టుబడులన్నీ మట్టిలో కలిసిపోయి రైతులు విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు కూడా రైతుల వంక కన్నెత్తి చూడట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి,ఉత్తమ్ ఉత్తరకుమారులని, ప్రగల్బాలు పలకడం తప్పా దేనికి పనికిరారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం కరువుపై సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, చెరుకు సుధాకర్, పంకజ్ యాదవ్, దీప వెంకట్ రెడ్డి, యాదయ్య గౌడ్, నాగరాజు, దేవేందర్, లింగుస్వామి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# సెక్స్ అనేది బూతు కాదు జీవి మనుగడకు నాంది

సెక్స్ అనేది ఒక బూతుగా ఎన్నో ఏళ్లుగా మనం మెదళ్ళకు బలవంతంగా అలవాటు చేయబడిన పదం.
సెక్స్ అనేది ఒక బూతు అయితే ఈ భూమి జీవజాలం మనుగడకే ఆస్కారం లేదు.
సైకాలజీ లో సెక్స్ అనేది ఒక జీవికి ప్రత్యేకంగా మనిషికి ఆహారం, నివాసం తర్వాత సెక్స్ అనేది ఒక ప్రాథమిక అవసరంగా గుర్తించబడింది. కాకపోతే కొద్దిమంది మనుషులు సెక్స్ ను ఒక రహస్య చర్యగా, నిషేధిత పదంగా మార్చడంతో దాన్ని మెజారిటీ వ్యక్తులు తూచ తప్పకుండా పాటించడం వల్ల అనేక సమస్యలకు ఒక మూల కారణం అయ్యింది.
సెక్స్ గురించి సంపూర్ణంగా తెలుసుకోవడమే ఇప్పుడు ఉత్పన్నమయ్యే ప్రతి సమస్యకు ఒక పరిష్కారంగా చెప్పుకోవచ్చు.
ఇంటర్నెట్ మన జీవితాల్లోకి ప్రవేశించి మెజారిటీ సమయాన్ని తీసుకున్నాక పాలు తాపించబడే పసి పిల్లాడి నుంచి ఒంటరి జీవితం గడిపే పండు ముసలి వరకు ఇంటర్నెట్ అన్ని తానై చూసుకుంటున్న తరుణంలో 'పోర్న్' అనేది ఏ మేరకు యువతకు అలవాటుగా మారిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.
ఆ అలవాటు క్రమేణా పెరుగుతూ వ్యసనంగా మారి అనేక మానసిక సమస్యలకి దారి వేసింది. ఆ తర్వాత సెక్స్ లేదా శృంగార ఆలోచనలు ఎలా వ్యక్తపరచాలి, ఎవరితో ఏ సందర్భంలో వ్యక్తపరచాలో తెలియక ఒక అయోమయ భావనలో అనేక మంది కొట్టు మిట్టడుతున్నారు.

**పోర్న్ వీడియోల వ్యసనం వల్ల ఎదురయ్యే సమస్యలు:**

చాలా మంది పోర్న్ వీక్షకులకు వాటి చిత్రీకరణ గురించి సరియైన అవగాహన ఉండకపోవచ్చు, వాటిని అనుభవజ్ఞులైన నిపుణులచే మానసిక, శారీరక సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న స్త్రీపురుషులకు అన్ని విధాలా శిక్షణ అందించి చిత్రీకరణ చేయడం జరుగుతుంది. అందులో కొన్ని వీడియోలు మినహా చాలా మేరకు హింసను ప్రేరేపించి సెక్స్ పట్ల మన ఆలోచనలను, అభిప్రాయాలను విపరీతమైన, వ్యతిరేక ధోరణిలో మన వ్యక్తిగత జీవితాలను ప్రభావితం చేసేవిగా ఉంటాయి.
వాటిని అర్థం చేసుకునే మానసిక సామర్థ్యం లేని పురుషులు వాటిలాగే అనుకరించాలని ప్రయత్నించడంతో పాటు వారి భాగస్వాములను ఒత్తిడి చేయడం, అలా చేయలేని పక్షంలో వారిని కించపరచడం, మానసికంగా, శారీరకంగా హింసకు గురిచేయడం వల్ల వివాహ బంధంలో ఎదురవుతున్న ఒక ప్రధాన సమస్యగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాత కొందరు మహిళలు వాస్తవంగానే తమలో ఒక లోపం ఉందని మానసికంగా అంగీకరించడం, తమలో తామే విపరీతంగా బాధపడటం ద్వారా వారిలో ఆత్మన్యూనతా భావం ఏర్పడి సెక్స్ పట్ల విపరీతమైన ద్వేషం లేదా భయం, ఆందోళన అనేవి పూర్తిగా వారి బాంధవ్యాన్నే కాకుండా సెక్స్ సంబంధిత మానసిక వ్యాధులకు దారి తీసి పూర్తిగా వారి జీవితాన్నే ప్రభావితం చేసేంత తీవ్రంగా ఉంటాయి.
కొందరు పోర్న్ చూసే మహిళలు ఒక అపోహ ఏర్పరుచుకుని వాటిని తమ శృంగార జీవితానికి అన్వాయించుకుని వారిలా తమ భర్త శృంగారం చేయలేకపోతున్నారని బాధపడుతూ సెక్స్ పట్ల అయిష్టత చూపుతూ వారి బాంధవ్యంలో ఒకరి పట్ల మరొకరు ఆప్యాయత ప్రేమానురాగాలకు దూరమవుతున్నారు.



పురుషులు కూడా పోర్న్ చూస్తూ వారి లాగే అనుకరించాలని ప్రయత్నిస్తూ విఫలమై, శృంగార నటులతో తమ సామర్థ్యాన్ని పోల్చుకుంటూ విపరీతమైన ఆందోళనకు లోనై అనేక మానసిక వ్యాధిలతో బాధపడుతున్నారు. మరికొందరు వైద్యుల సలహా లేకుండా సెక్స్ ఉత్ప్రేరకాలైన వయాగ్రా వంటి మందులు మోతాదుకు మించి తీసుకుని చనిపోయిన సందర్భాలు కూడా అనేకం.
ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో సెక్స్ వీక్షణ అనేది ప్రత్యేకంగా యువతలో ఎక్కువగా ఉండటానికి గల ప్రధాన కారణం విద్యావ్యవస్థలో సెక్స్ ఎడ్యుకేషన్ కు సరియైన ప్రాముఖ్యత లేకపోవడంతో పాటు సమాజంలో సెక్స్ అనేది పదాన్ని రహస్యంగాను, నిషేధిత పదంగాను చోప్పించడం వల్ల దాని పట్ల అనేక అపోహలు ఏర్పడడం గాను చెప్పవచ్చు అంతే కాదు దానితో పాటు మరొక ముఖ్య కారణం ఉంది, మనం దేనినైతే బలవంతంగా దూరం పెడతామో దాని పట్ల యువత ఆకర్షితులవుతారు ఎందుకంటే వారిలో కొత్త విషయాలను తెలుసుకోవాలన్న ఆసక్తి, అన్వేషణ ఎక్కువగా ఉంటుంది కావున ఈ కారణాలు వారిని పార్న్ వీడియోలు పట్ల ఆకర్షితులు కావడానికి ప్రేరేపకాలుగా చెప్పుకోవచ్చు.
దీని వల్ల ప్రధాన సమస్య ఏంటంటే వారి విలువైన సమయాన్ని, యవ్వనాన్ని కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల పట్ల పెట్టకుండా వీటి పైన పెట్టడం మొత్తంగా దేశమే వెనుకబడి పోతుంది.
మొత్తంగా పోర్న్ వ్యసనం అనేది ఎటు వైపుగా చూసుకున్న స్త్రీ పురుషులు ఇద్దరి జీవితాలపై పడే ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే మానసిక సమస్యలు మాత్రం అధికమేనని చెప్పుకోవచ్చు.
మీ దాంపత్య లేదా సహచర జీవితంలో ఏవైనా సెక్స్ సంబంధిత సమస్యలు ఉంటే ఆందోళన చెంది ఇంటర్నెట్ ను ఆశ్రయించి సమస్యను మరింత ఉద్రిక్తత చేసుకోకుండా అనుభవం, అర్హులైన సైకాలజిస్టుని సంప్రదించి తగిన చికిత్స తీసుకోండి.

**హరిష్ ఆజాద్**
సైకాలజిస్ట్
7382173741



## ఘనంగా పోషన్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ వై సావిత్రి

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణం డ్రైవర్స్ కాలనీ భూదేవి నగర్ కాలనీ రాజీవ్ నగర్ కాలనీ రిక్షా కాలనీ వివిధ అంగన్వాడి సెంటర్లో పోషన్ పక్వాడ వెయ్యి రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని అంగన్వాడి టీచర్ పి. కళావతి పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగనవాడి సూపర్వైజర్ హాజరై మాట్లాడుతూ పోషక పక్వాడ కార్యక్రమం వెయ్యి రోజుల కార్యక్రమం అని ఆమె తెలిపారు. గర్భిణీ నిర్ధారణ నుంచి పిల్లలకు ఆరు సంవత్సరాల వరకు 1000 రోజుల కార్యక్రమం ఉంటుందని దీని ముఖ్య ఉద్దేశం గర్భిణీలకు శ్రీమంతం అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. గర్భిణీలు బాలింతలు పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ప్రతి అంగన్వాడి సెంటర్లో ఘనంగా జరుపుకోవడం వల్ల ఆయా సెంటర్లో నూతన ఉత్తేజాన్ని కల్పిస్తుందని అంగనవాడి టీచర్స్ కూడా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుపుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. పోషక పదార్థాల కల్పన నిరంతరం గర్భిణీ స్త్రీల యోగక్షేమాలకు బాలింతల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పి .కళావతి, జి తిరుపతమ్మ జె. సావిత్రి ఏ అనురాధ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ లోకి చేరికలు

**పార్టీలోకి ఆహ్వానించిన ముత్యాల సునీల్ కుమార్**



**బాల్కొండ,విశాలభారతి:** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాక్ తలుగుంది.ఆ పార్టీ నుండి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుట్టున్నారు.ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ పై గెలుపొందారు. అయినా కూడా బీఆర్ఎస్ పార్టీకి నాయకులు,కార్యకర్తలు గుడ్ బై చెప్పడం విడ్డూరం.ఇలాగైతే రానున్న పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ తగిలినట్లే అవు తుంది.సోమవారం దాదాపు 500 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ,మాజీ వార్డ్ మెంబర్లు జల్కార శంకర్,చింతకింది నర్సయ్య,జక్క భోజన్న,నేర నర్సయ్య,పోలమని,గైన భూమేశ్వర్,శివ లింగం,ఉదయపాల్,గంగాధర్,రమేష్,బాలయ్యరాజేశ్వర్, జువ్వన్న,నరేష్,గంగాధర్, మున్నా, అనిల్,భీమేష్, మాల సంఘం,మాదిగ సంఘం,ఆటో యూనియన్,యాదవ సంఘం,గంగపుత్ర సంఘం,చాకలి సంఘం,ఆదివాసి సంఘం సభ్యులు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారినీ సునీల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సిఎం రేవంత్ రెడ్డి పరిపాలన ప్రజల ఆశయాలకు అనుగుణంగా కొనసాగుతుందని,ప్రజా పాలనలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని,ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రంతో మెలుగు తున్నారని,సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు చేరినవారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, మోర్తాడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు,ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవా రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు శివకుమార్,జక్క రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హక్కుల సాధనకు కృషి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఉద్యమకారుల హక్కుల సాధనే ధ్యేయంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగే విష్ణు, రాష్ట్ర కన్వీనర్ కందాల బలదేవ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలోని టీయూఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ ఆదేశాలతో వివిధ కమిటీల నియామకాలు చేసినట్లు తెలిపారు. టీయూఎఫ్ మంచాల మండల అధ్యక్షుడిగా గజ్జి ఐలయ్య యాదవ్, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలిగా ఆమనగంటి రాధ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా గుండె రవీందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోకన్వీనర్ గా బంగారి నర్సింగ రావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా తన్నీరు కళాపూర్ణను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, దక్షిణ తెలంగాణ కన్వీనర్ గుర్జని వెంకటేశం గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, రాష్ట్ర సెక్రెటరీ పల్లె నర్సింహగౌడ్, సీనియర్ ఉద్యమకారులు ఎలిగపెల్లి కృష్ణ, ఎసూరి జంగయ్య పాల్గొన్నారు.



## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి,విశాలభారతి:** జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని సూపరింటెండెంట్ ఉమాదేవి ని అడిగి తెలుసుకున్నారు.



## పది పరీక్షలు భవిష్యత్తుకు పునాది

**అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్**

**వనపర్తి,విశాలభారతి:** పది పరీక్షలు భవిష్యత్తుకు పునాది రాయని అఖిలపక్షం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. సోమవారం మొదలైన పదవ తరగతి పరీక్షలకు వెళ్లే విద్యార్థులు అధైర్యంతో కాకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మొదటగా పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులు ఇస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ వారి సభ్యులతో కలిసి 28 వార్డులో ఉన్న పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాసినందుకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు బహుమతిగా ఇచ్చి అందరూ మంచిగా పరీక్ష రాసి మీ మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు, స్కూళ్లకు మీ ఊరికి వనపర్తి జిల్లాకు పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు . పరీక్ష కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు మినరల్ వాటర్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.



## నిరుద్యోగులకు వరంగా మారిన ప్రజా గ్రంథాలయం

**భీమదేవరపల్లి,విశాలభారతి:** మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంధాలయం నిరుద్యోగులకు వరంగా మారుతోంది. గ్రామాల్లోని యువతి యువకులకు ప్రజా గ్రంథాలయంలో చదువుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇటీవలే వెలువడిన ఫలితాల్లో ఇదే గ్రామానికి చెందిన అన్నా చెల్లెలు దొంద దివ్య కానిస్టేబుల్, దొంద రాజు కేంద్ర ఆరోగ్య శాఖలో ఉద్యోగం సాధించారు. తమకు ఉద్యోగ అవకాశం దక్కేందుకు కారణమైన గ్రంథాలయానికి తమ తండ్రి రవి చేతుల మీదుగా అవసరమైన బుక్స్ ను గ్రంథాలయానికి అందించారు. వీరిని గ్రంథాలయ సభ్యులు లక్ష్మయ్య ప్రమోద్ రెడ్డి డా.ఏదులాపురం తిరుపతి తోటి విద్యార్థులు అభినందించారు.

## ఉచిత పశు వైద్య శిబిరానికి స్పందన



**భీమదేవరపల్లి,విశాలభారతి:** మండలంలోని గట్ల నర్సింగాపూర్,ముత్తారం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పశువైద్య శిబిరంనికి మంచి స్పందన లభించింది. క్యాంపు నిర్వహించినవారు పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం మామునూరు పశుసంవర్ధక శాఖ హనుమకొండ జిల్లా సహకారంతో జాతీయ సేవా పథకం ద్వారా ఏడు రోజులు ప్రత్యేక పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు క్యాంపులో 33 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల చికిత్స, చుడి నిర్ధారణ పరీక్షలు, మూడు పశువులకు సాధారణ చికిత్స, మూడు శాస్త్ర చికిత్సలు నిర్వహించినట్టు స్థానిక పశు వైద్యాధికారి మాలతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. వెంకటనారాయణ హాజరయ్యారు. మాట్లాడుతూ రైతులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అసోసియేటెడ్ డీన్ డా.శ్రీనివాస్ రెడ్డి జాతీయ సేవా పథకం అనే సమాజానికి తమ వంతు తోడ్పాటు అందించే కార్యక్రమాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమం ఏడు రోజులపాటు ఏడు మండలాలలోని 13 గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రైతులకు కృతమైన గర్భధారణ ద్వారా కేవలం ఆడ దూడలు మాత్రం పుట్టేందుకు సుమన్ అందుబాటులో ఉందని రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డివిఏఎంఓ హన్మకొండ డా. బాలకృష్ణ,జెడి వరంగల్ డా. శ్రీధర్,ఈవో టిఎస్ ల్ డిఏ కరీంనగర్ భాస్కర్ రెడ్డి, ముల్కనూరు డైరీ అధ్యక్షురాలు ధనశ్రీ చైర్మన్ సుభాష్ రెడ్డి,జెడి లు పాల్గొన్నారు.

# నేడు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామల పర్వం...!

- అవిశ్వాస తీర్మానం పెట్టాలని సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ కు నోటీస్ ఇవ్వడంపై ఈనెల 27కు బలపరీక్షకు రంగం సిద్ధం
- పాతవారిని తొలగించి కొత్త వాళ్లకి ప్రాధాన్యత
- యువ కౌన్సిలర్ పుట్టపాకల మహేష్, పాకనాటి కృష్ణ పేర్లు తెరపైకి



**వనపర్తి ,విశాలభారతి:** మున్సిపాలిటీలో ముసలం నెలకొంది. మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ పదవి గండం వెంటాడుతుంది. వారిపై అవిశ్వాసం పెట్టే యోచనలో కౌన్సిలర్లు తిరుగుబాటు చేశారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ఓటమి పాలవడంతో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వల్లే పార్టీ ఓటమిపాలైందని టిఆర్ఎస్ పార్టీలో క్షేత్రస్థాయి నాయకులు చర్చ మొదలైంది. రానున్న ఎంపీ ఎన్నికల్లో వారిద్దరి వల్ల పార్టీకి మరింత దెబ్బ తిన అవకాశాలు ఉన్నాయని అందుకు పట్టుబట్టి వారి పదవుల నుండి వైదొలిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి నిరంజన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డికి కౌన్సిలర్లు విన్నవించడం జరిగింది.

**మారనున్న రాజకీయం.....!**

నూతన ప్రభుత్వం ఏర్పాటుతో వనపర్తి నియోజక వర్గం లో సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికీ ఉమ్మడి జిల్లా అయినా పాలమూరు లో అవిశ్వాస తీర్మానానికి చెక్ పడింది. దీంతో మరింతగా వేడి మొదలైంది. జిల్లాలో మొదటినుంచి ఉన్న వనపర్తి మున్సిపాలిటీగా మంచి గుర్తింపు ఉంది. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవిలో కొనసాగుతున్న నేపథ్యంలో వారిని గద్దె దించాలనే వ్యూహంతో ముందుకు సాగుతున్నట్టు తెలుస్తుంది. ఈ ఇద్దరి వల్ల పార్టీకి మరింత నష్టం చేకూర్చే విధంగా ఉందని ఈ అంశంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి బిఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యేకంగా విన్నవించిన విషయం తెలిసిందే. అవిశ్వాస నోటీసు పై కలెక్టర్ ఇవ్వడం పై పలువురికి కౌన్సిలర్ల పై మాజీ మంత్రి సీరియస్ అయ్యారు.

మున్సిపాలిటీలో అవిశ్వాసం నెగ్గలనేది ఏమీ లేదు. ఇప్పుడు ఉన్న చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లను రాజీనామా చేపిస్తూ.. కొత్త వాళ్లకు ప్రధాని ఇవ్వాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అసమ్మతి కౌన్సిలర్లను పలమాలు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు.

**మాజీ మంత్రి అస్త్రాలు పలుస్తాయా...! ఇప్పటికే బుజ్జగించిన విఫలం**

పట్టణ అభివృద్ధి,ప్రజలకు చేసిన సేవలలో కౌన్సిల్ చాలామేరకు విజయవంతం అయ్యింది అని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. పట్టణంలో జరిగిన మిషన్ భగీరథ,రోడ్ల విస్తరణ,అంతర్గత రోడ్లు,అనేక అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో క్యాంపు కార్యాలయం వెళ్లేందుకు ముందుగానే రాజీనామా చేయాలని అసమ్మతి కౌన్సిలర్ల అల్టిమేట్. అలాగే. మిగిలిపోయిన పనులను వేగవంతం చేయాలని నిర్ణయించడం జరిగింది.బి.అర్. యస్ పార్టీ కౌన్సిలర్ల మధ్య కొంత అగాధం,మనస్పర్థలు ఏర్పడటం వలన అవిశ్వాసానికి దారితీస్తున్న అన్నారు. అందరితో విస్తృతంగా చర్చించిన తర్వాత స్వచ్ఛందంగా చైర్మెన్, వైస్ చైర్మన్ రాజీనామా చేయడానికి సానుకూలంగా ఉన్నట్లు సమాచారం.తదుపరి మెజార్టీ సభ్యుల 2/3 నిర్ణయం మేరకు ఏ మేరా స్వాగతిస్తున్నట్లు అన్నది ఉత్కంఠ చర్చ. బి.అర్. యస్ సభ్యులలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. మున్సిపాలిటీ చరిత్రలో మొట్టమొదటిసారి తెరపై కొచ్చిన అవిశ్వాసం అంశం. గతంలో వైస్ చైర్మన్ పై అవిశ్వాసం జరిగిన విషయం తెలిసిందే.




# రైతులను ఆదుకోవాలి

**మోతె, విశాలభారతి** : మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు అన్నారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సి పి ఐ యం ఎల్ ఏఐకేఎంఎస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు సైదులు జిల్లా నాయకులు కాకి మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ మోతె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని. కుంటలు చెరువులు నింపాలన ఎండిపోయిన ప్రతి ఎకరం పొలానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని. ఈ యాసంగి సీజన్లోనే రైతు పండించిన పంటకు కింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు రద్దు చేయాలని. ఎస్ ఆర్ ఎస్ పి కాలువల మీద లస్కర్లను నియమించాలని ఉపాధి హామీ కూలీలకు రోజుకు రెండు వందల రూపాయల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు కొమ్ము వెంకన్న, ఏఐకేఎంఎస్ నాయకులు ఎర్రబోయిన లింగన్న, పొడపంగి ముత్తన్న షేక్ అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం

**మరిపెడ, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు హరి సింగ్ అన్నారు. మండలంలోని వీరారం వడ్డెర కాలనీలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5 లక్షల సిసి రోడ్డు మంజూరు అయింది. ఇట్టి రోడ్డు నిర్మాణ పనులను నిర్మాణంలో భాగస్వాములైన భయ్యా మల్సూర్, కొప్పుల గోపి, శీలం ఉప్పలి, దాసరి మునేష్, అల్లి వినోద్ లతో కలిసి గ్రామ పార్టీ అధ్యక్షులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరి సింగ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి నేటికీ కంటికి కనబడుతుందన్నారు. గత బి.ఆర్. ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస అభివృద్ధికి నోచుకోక గ్రామాల్లోని కాలనీలు, గిరిజన తండాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. ప్రస్తుతం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సహకారంతో గ్రామాలను. గిరిజన తండాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యారంటీల పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర వెంకన్న రామచంద్రు, బొల్లం కొమరయ్య, గోగుల సైదులు, బుర్ర నవీన్, అల్లి వీరభద్రం, నేతకాని కున్నయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి

- అంగన్వాడి టీచర్ P. సుధ

**మరిపెడ, విశాలభారతి:** యడిజర్ల గ్రామపంచాయతీలోనీ అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్షం ,అన్న ప్రసన, పోషణ ప్రతిజ్ఞ ,హ్యాండ్ వాష్, కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 9 నుండి 23 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా యడిజర్ల అన్ని అంగన్వాడి సెంటర్లలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.పద్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక ప్రీస్కూల్ సంబంధించిన, మెటీరియల్ స్థానికంగా దొరికే ఆహార పదార్థాలను సెంటర్లో ప్రదర్శించి ,వీటి గురించి మరియు జీవితంలో మొదటి వంద రోజులు (గర్భం దాల్చిన నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకు) గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి పద్మ ,అంగన్వాడీ టీచర్ పి సుధా, జి రమణ, జి సుభద్ర, ఆయాలు కే సుభద్ర ,సిహెచ్ ఉపేంద్ర పాల్గొన్నారు.




# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘాలు, సిపిఎం
- ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘాలు

**చిట్యాల, విశాలభారతి:** నీరు లేక పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇచ్చి, ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి,బండ శ్రీశైలం లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల లో సోమవారం నాడు రైతు సంఘం,సిపిఎం మండల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కృష్ణ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు వల్ల, నీరు లేక బోరు బావులు ఎండి పోయి,వరి పంట పొలాలు ఎండిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది అని ఆవేదన వ్యక్తం చేశారు.వరి పంటకు ఎకరానికి 25వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పెట్టుబడి రాక రైతులు అప్పుల బాధ భరించలేక పోతున్నారని అన్నారు. అంతకు ముందు వెలిమినేడు గ్రామంలో ఎండి పోయిన పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు శీలా రాజయ్య, రైతు సంఘం నాయకులు లడే రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు

- కనుకరించని అధికారులు, ప్రజాప్రతినిధులు

**మునగాల, విశాలభారతి**: కోదాడ నియోజకవర్గం మునగాల మండలంలోని నారాయణ గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం కోటిలింగం. సైదమ్మ జీవనం కొనసాగిస్తున్నారు. అప్పన్న హస్తం కోసం తొమ్మిదేళ్లు గడిచిన కోటిలింగం. సైదమ్మ కుటుంబం కన్నీటి గాధ బతుకుదెరువు భారమై కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు. ఆరోగ్యం సహకరించక ప్రతిక్షణం మనోవేదనతో బాధపడుతున్న కోటిలింగం కుటుంబం దీనగాధను వారి కుటుంబ పరిస్థితులను చూసి మనసున్న ప్రజాప్రతినిధులు. అధికారులు ఆలోచన చేయండి. వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం సాయం చేయమని కోరుకుంటున్నారు. వివరాలలోకి వెళితే గడ్డం కోటిలింగం కుటుంబం గ్రామంలో గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు 2015 డిసెంబర్ లో తన ఇంటి ఎదుట ఉన్న విద్యుత్ స్తంభంపై తీగలు విద్యుత్తు సర్క్యూట్ అయి గుడిసెతోపాటు ఇంట్లోనే సామాగ్రి. రూ. 4 లక్షల నగదు కాలి బూడిదయ్యాయి. గూడు కట్టుకుందామని పైసా పైసా కూడబెట్టిన సొమ్ము అగ్నికి ఆహుతి కావడంతో కోటిలింగం కుటుంబం వీధిన పడింది. అగ్ని ప్రమాదంలో గుడిసెలో ఉన్న 50 బస్తాల వరి ధాన్యం. భూమి పట్టాదార్ పాస్ పుస్తకం. ఆధార్ కార్డు లు. బట్టలు. వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆనాటి ప్రభుత్వం నుంచి తమకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని అధికారులు. ప్రజాప్రతినిధులను వేడుకుంది కోటిలింగం కుటుంబం. హుటా హుటిన అధికారులు ప్రజాప్రతినిధులు ఇల్లు కట్టిస్తామని వాగ్దానాలు చేశారే కానీ అప్పటి నుండి పలకరించే నాధుడే కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భారీగా పట్టుబడ్డ బంగారం

- వాహనాల తనిఖీల్లో 5కోట్ల విలువ గల బంగారం
- ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నాం - ఎస్పీ



**నల్లగొండ, విశాలభారతి:** మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు ఆధ్వర్యంలో సిఐ జి.సుధాకర్, 1టౌన్ ఎస్ ఐ బి.శ్రీనివాస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ టౌన్ నుంచి కోదాడ వైపు వెళ్తున్న TS09 UE 2479 నెంబరు కలిగిన బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనములో సుమారు 5కోట్ల 73 లక్షల రూపాయల విలువ గల బంగారంని రవాణా చేస్తున్నట్లు గమనించి ఫ్లైయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు వాహనాన్ని, ముగ్గురు వ్యక్తులను బంగారంతో సహా స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి చందనా దీప్తి ఐపీఎస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, ఓటర్లను ప్రలోభ పెట్టే నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టడానికి జిల్లా పోలీసు యంత్రాగం గట్టి నిఘా పెడుతూ ముమ్మర తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.



# ఘనంగా ముగిసిన ఎంప్లాయిస్ వాలీబాల్ టోర్నీ

**తొర్రూరు, విశాలభారతి:** ఎంప్లాయీస్ వాలీబాల్ అసోసియేషన్ తొర్రూర్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. వాలీబాల్ క్రీడా పోటీల లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఎంప్లాయీస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తొర్రూరు మండల నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య, విశిష్ట అతిథులుగా స్థానిక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జెల్లా లక్ష్మి నారాయణ, స్థానిక P.E.T చెడుపాక ఐలయ్య,వెలికట్ట ప్రధానోపాధ్యాయులు శ్రీను బాబు,బహుమతుల దాతలు మహంకాళి బుచ్చయ్య గారు ప్రథమ బహుమతి పొందిన పోరండ్ల నాగరాజు టీం కు షీల్డ్ 4000 మనీ ప్రైజ్, ద్వితీయ బహుమతి పాలబిందెల సంతోష్ టీం కు కొమ్మనబోయిన లింగరాజుషీల్డ్ 3000 మనీ ప్రైజ్, తృతీయ బహుమతి ఆడెపురవి షీల్డ్ 2000 మనీ ప్రైజ్ మడిపెద్ది విజయ్ కుమార్ గారు షీల్డ్ లు కిన్నెర శ్రీనివాస్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ ప్రధాన కార్యదర్శి దేవులపెల్లి శంకర్, కోశాధికారి తుమ్మల ఫణీంద్ర, టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రం వెంకన్న, అప్పిడి వెంకట్ రెడ్డి, ఆడెపురవి బాద యాకసాయి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జోగి వెంకన్న పాల్గొన్నారు.



# ప్రజలను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

- ఎస్పి రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి**: ప్రజలను మోసం చేస్తే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి పిర్యాదుదారుల నుండి పిర్యాదు తీసుకుని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 9 పిర్యాదులు రాగా ప్రతి పిర్యాదు దారునితో మాట్లాడి పిర్యాదులు సంభందిత అధికారులకు పంపించి, పిర్యాదుల పై వేగంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు బరోసా కల్పించాలని ఎస్పి ఆదేశించారు. ఉద్యోగాలు, పథకాలు, బహుమతులు అంటూ అమాయక ప్రజలను ఆర్థికంగా మోసం చేసేవారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి వారిని నమ్మవద్దని , ఉద్యోగాలు, పథకాలు, బహుమతుల వస్తాయంటే ఇతరులను ఎవ్వరినీ కూడా నమ్మి డబ్బు ఇవ్వవద్దు అని సూచించారు. కార్యక్రమంలో నందు అదనపు ఎస్పి నాగేశ్వరరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సంఘం సభ్యులు కృష్ణ, సంక్షేమ ఆర్ ఐ నర్సింహ పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలను రక్షించుకోవాలి

- తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

**మరిపెడ, విశాలభారతి**: భవన నిర్మాణ కార్మికుల సమగ్ర చట్టాలను రక్షించుకోవడానికి భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది, ఈ సమావేశానికి వంగూరి రాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996లో భవన నిర్మాణ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం తీసుకొచ్చిందని దానిని అమలు చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు. అంతేగాక నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని చూస్తుందని ప్రజాస్వామ్య వ్యతిరేకమైన చర్య అన్నారు. దీన్ని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగంలో రోజురోజుకు పని దినాలు తగ్గుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, భవన్ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, నాయకులు బండ వీరస్వామి, భూషిష్పక ముత్తయ్య, పసుపులేటి యాదగిరి ,ఎల్లయ్య ,భిక్షం, ఎడెల్లి శ్రీనివాస్, పోలేపాక వెంకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

- వివిధ సమస్యల సత్వర పరిష్కారం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం ను ప్రారంభించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, సి.ఈ. ఓ అప్పారావు తో కలసి ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సెల్ నందు సి.విజిల్, 1950 కాల్ సెంటర్, సువిదా పర్మిషన్స్, అంగ్రప్స్ ఎన్ జి ఆర్ పి ఎస్ పోర్టల్ అలాగే పి డబ్ల్యూ డి సాక్షమ్ యాప్ అందుబాటులో ఉంటాయని అన్నారు. జిల్లా ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో పలు సమస్యలు జరిగే సంఘటనలు పై సత్వరమే పరిష్కార దిశగా సంబంధిత యాప్ ను అందుబాటులో ఉంచాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంట్రోల్ రూమ్ నందు సిబ్బందికి విడతల వారీగా విధులు కేటాయించామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఈడిఎం గఫ్ఫార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్లు

**బెల్లంపల్లి, విశాలభారతి:**పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం ఉచిత ఆటో ప్రయాణం యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని చేపట్టం గత సంవత్సరంలో కూడా ఉచిత ఆటో సర్వీస్ని అందించామని అన్నారు. ఈ సంవత్సరంలో కూడా ఆటో సర్వీస్ను ప్రారంభించాం. ఈ అవకాశాన్ని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, బెల్లంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ కమిటీ సభ్యులు ఆటో డ్రైవర్లు తెలియజేశారు. ఉచిత ఆటో సర్వీస్ స్టిక్కర్లు ఉన్న ఆటోలు మాత్రమే ఫ్రీ సర్వీసులో అందుబాటులో ఉంటాయి, ఉదయం 8 గంటల నుండి కాంటా చౌరస్తా నుండి ప్రారంభమై సుభాష్ నగర్ కన్నాల బస్తీ కాల్ టెక్స్ ఫ్లై ఓవర్ దగ్గరలో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ లీడర్స్ ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యం పట్టివేత



**మంచిర్యాల, విశాలభారతి**: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మందమర్రి మండలం చిర్రకుంట గ్రామం వద్ద పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. మంచిర్యాల జిల్లా ఎన్టీఆర్ నగర్ కు చెందిన వారణాసి లక్ష్మణ్ వయసు 23 సంవత్సరాలు, అనే వ్యక్తి గూడ్స్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు తనిఖీ చేయడంతో 3.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడింది. వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి వారణాసి లక్ష్మణ్ పై కేసు నమోదు చేసినట్లు వివరించారు. వారణాసి లక్ష్మణ్ మందమర్రి మండలంలోని చిర్రకుంట, శంకర్పల్లి, మామిడిగట్టు పరిసర ప్రాంతాల్లోని ప్రజల వద్ద నుంచి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.



## పోలీస్ ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

**వనపర్తి, విశాలభారతి**: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి, అన్నారు. వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం చేశారు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి మొత్తం 07 ఫిర్యాదులు వచ్చాయి.




## ఎన్నికల నిబంధన ప్రకారం ఫ్లెక్సీల నిర్వాహకులు నడుచుకోవాలి

**వనపర్తి,విశాలభారతి:**జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, 127 "ఎ" సెక్షన్ ప్రకారం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు లోబడి పని చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఏఆర్వో ఎం నగేష్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఎన్నికల ప్రచార సామగ్రిని ముద్రించాలని ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఇతర మెటీరియల్ ముద్రించేటప్పుడు తప్పనిసరిగా ప్రింటర్, ప్రచురణ కర్త పేర్లు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్లు స్పష్టంగా పైన ముద్రించాలని చెప్పారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రోఫార్మాలో సెక్షన్ 127 ఏ (2) ప్రకారం ప్రచురణకర్త నుంచి డిక్లరేషన్ పొందాలన్నారు. ఎక్కడైనా నిబంధనలను ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు పాల్గొన్నారు.

## డా.కొర్ర బాలు నాయక్ కి ఐసిఎస్ఎస్ఆర్ 20 లక్షల ప్రాజెక్టు



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల లింగ్విస్టిక్ ( బాషాశాస్త్ర ), ప్రొపెసర్స్ కు ప్రతిష్టాత్మకంగా అయిన రూ.20 లక్షల రూపాయల ఐసిఎస్ఎస్ఆర్ ప్రాజెక్టు మంజూరి అయ్యింది. ఈ ప్రాజెక్టుకు కో ఆర్డినెటర్ గా డా.కొర్ర. బాలు నాయక్, కో కోఆర్డినేటర్ గా డా.కల్లోజి.సుశీల్ కుమార్ వ్యవహరించానున్నారు. డా. బాలు, డా.సుశీల్ కుమార్ లు " ఎతనోలింగేస్టిక్స్ పోట్రియల్ ఎ కంపారేటివ్ స్టడీ ఆఫ్ సవర మరియు గొండి ట్రైబల్ పెయింటింగ్స్ మరియు కల్చరల్ రిప్రజెంటేషన్ " అనే అంశంపై పరిశోధన చేసి దాని సమగ్ర నివేదికను ఐసిఎస్ఎస్ఆర్ కు సమర్పించనున్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల సోషల్ సైన్సెస్ లో ఇటువంటి ప్రతిష్టాత్మకం అయిన ఐసిఎస్ఎస్ఆర్ ప్రాజెక్టు కింద 20 లక్షల నిధులు మంజూరు కావడం ఇదే మెదటిసారి కావడం విశేషం. దీనితో పలువురు ప్రొపెసర్స్, విద్యార్థులు,ఉద్యోగులు డా.బాలు నాయక్, డా.సుశీల్ కుమార్ లను అభినందించారు. త్వరలోనే ఈ అంశంపై తమ పరిశోధన జరపనునట్లు వారు చెప్పారు.

# ఓటు వజ్రాయుధం

- ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి.



**వనపర్తి విశాల భారతి::**రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ధనిక, పేద, కులం, మతం తేడాలు లేకుండా అందరికీ సమానంగా రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని, మే 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్లలో ఇంకా ఎవరికైనా ఓటుహక్కు లేకపోతే అధికారుల దృష్టికి తీసుకువస్తే, ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో దివ్యాంగులు, 85 పైబడిన వృద్ధులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం ఈసీఐ కల్పించిందని ప్రతి ఒక్కరూ ఫారం 12 డీని సమర్పించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ట్రాన్స్ జెండర్లు అందరూ జిల్లా సంక్షేమ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు, ఓటు హక్కు పొందాలని చెప్పారు. అంధులకు ఓటు వేసేందుకు బ్రయిలీ బ్యాలట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో కూడా అందరికీ చక్కని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీ బాయి, వికలాంగుల హక్కుల సంఘం సభ్యులు, దివ్యాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, తదితరులు పాల్గొన్నారు.



## శాలిగౌడ ఎస్సైగా ప్రవీణ్ కుమార్

**శాలిగౌరారం, విశాలభారతి:** మండల ఎస్సైగా ప్రవీణ్ కుమార్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. నల్గొండ సిసిఎస్ లో పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ బదిలీపై శాలిగౌరారం మండలం రాగా శాలిగౌరవం మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఐలయ్య నల్గొండ సిసిఎస్ కు బదిలీపై వెళ్లారు .ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండల వ్యాప్తంగా శాంతి భద్రతలకు విఘాతం కలవకుండా ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకుంటామని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు చేపడతామని అన్నారు.



## సీఎంని రేవంత్ మిత్రమండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ రాజేష్

- కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి కోసం ముఖ్యమంత్రికి వినతి

**కల్వకుర్తి, విశాలభారతి:**రేవంత్ మిత్రమండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , యూత్ కాంగ్రెస్ నాయకులు క్యామ రాజేష్ ఆదివారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రేవంత్ రెడ్డి 100రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి మంజూరు చేయాలని రేవంత్ రెడ్డికి క్యామ రాజేష్ వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలం కేంద్రానికి గత ప్రభుత్వంలో ఎటువంటి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడలేదని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి లేక పేద ప్రజలు చాలా సమస్యలతో బాధపడుతున్నారని, రాత్రిపూట ఏమైనా జరిగితే చికిత్సకు ఎక్కడికి వెళ్లాలో తెలియక తీవ్ర అస్వస్థతలు పడుతున్నారని చెప్పారు. అత్యవసర సమయాల్లో బాధితులను హైదరాబాద్ తరలించే లోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ మిత్రమండలి, యూత్ కాంగ్రెస్ సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గత సంవత్సరంలో రెండు రోజుల నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని, దీని గురించి గత ప్రభుత్వం పట్టించ్చుకొకపోవడంతో మాపైన కేసులను పెట్టారని చెప్పారు. అదేవిధంగా మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు.

## కీసర జూనియర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్




**విశాల భారతి,కీసర** : ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే.ఇట్టి సమావేశంలో ఓ పాత్రికేయుడు కీసర తహశీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి పథకంలో అవినీతి నడుస్తుంది అని ముఖ్యమంత్రి ప్రెస్ మేట్ లో అడగడం జరిగింది. మీడియా ద్వారా విషయం తెలుసుకున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కీసర ఆర్డీఓ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కీసర తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి పథకంలో అవినీతి జరిగిన విషయంపై ఎంక్వైరీ చేసిన కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి.భోగరం గ్రామానికి చెందిన ఓ మహిళ కళ్యాణ లక్ష్మి పథకం కొరకు అర్జి పెట్టుకుంది .ఈ విషయంపై సదరు మహిళ కీసర తహశీల్దార్ కార్యాలయం చుట్టూ చాలా సార్లు తిరిగింది అని సమాచారం. అయితే ఈదె కళ్యాణ లక్ష్మి పతాకంపై జూనియర్ అసిస్టెంట్ రమేష్ ని సంప్రదించగా బాధితురాలి దగ్గర వెయ్యి రూపాయలు డబ్బులు ఫోన్ పే ద్వార తీసుకున్నట్టు ఎంక్వైరీ లో తేలింది.జూనియర్ అసిస్టెంట్ ఎ.రమేష్ గతంలో కామారెడ్డిలో వీఆర్ఏగా పనిచేశారు.గత ప్రభుత్వం విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసిన విషయం తెలిసిందే అయితే వీఆర్ఏ నుండి జూనియర్ అసిస్టెంట్ గా కన్వర్ట్ చేసి అధికారులు.కీసర తహశీల్దార్ కార్యాలయంలకు జూనియర్ అసిస్టెంట్ గా వచ్చిన రమేష్.ఎంక్వరిలో సదరు మహిళ వద్ద కళ్యాణ లక్ష్మి పథకంలో డబ్బులు తీసుకున్నట్టు తేలడంతో సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమ్ రమేష్ నీ సస్పెండ్ చేయడం జరిగింది.

## శ్రియాస్ సీఈవో శ్రీలత గౌడ్ కు ఉత్తమ మహిళా అవార్డు



**సికింద్రాబాద్, విశాలభారతి:**సమాజంలో గుర్తింపు తెచ్చుకున్న మహిళలకు ఉమెన్ ఎర్జీ ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా అవార్డు2024 పేరుతో శ్రియాస్ ఫౌండర్ మరియు సీఈవో శ్రీలత గౌడ్ ను గచ్చిబౌలి లోని నితం ఇన్స్టిట్యూట్ లో ఘనంగా సత్కరించారు. నేటి తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న తెలంగాణకు చెందిన పలువురి మహిళలను ఎంపిక చేశారు. శ్రియాస్ సీఈఓ శ్రీలత గౌడ్ కు ఈ అవార్డు వరించింది. నాలుగు బ్రాంచీలు ఏర్పాటు చేసి నిరుద్యోగ మహిళలకు ఉద్యోగాలు కల్పిస్తున్నందుకు శ్రీలత గౌడ్ ను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా సక్సెస్ ఫుల్ సీఈవో శ్రీలత శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరికొన్ని బ్రాంచీలు ఏర్పాటు చేసి నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పిస్తానని భరోసా ఇచ్చారు.



## రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కమిషనర్ ని కలిసిన బండి ప్రభాకర్

**బెల్లంపల్లి,విశాలభారతి**:రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా నియమితులైన నగరి ప్రీతంని మరియు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా టిపిసిసి స్టేట్ ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ ,నాగనవేణి కృష్ణ కలిశారు.నగారి ప్రీతం మాట్లాడుతూ,తనకు ఈ పదవి ఇచ్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు రాష్ట్రంలో ఉన్న, ప్రజలకు తన వంతు సహాయం అందిస్తానని తనకు దక్కిన ఈ పదవికి న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ప్రతి ఎంబీసీ కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఓయూ జేఏసి విద్యార్థి నేతలు కంచర్ల బద్రి, పూసల రమేష్



**సికింద్రాబాద్, విశాలభారతి:**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ కులాల ప్రాతిపదికన ఏర్పాటు చేసిన 37 కార్పొరేషన్లలో ఎంబిసి కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఓయూ జేఏసి విద్యార్థి నేతలు కంచర్ల బద్రి, పూసల రమేష్ పేర్కొన్నారు. ఓయూలో సోమవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట వారు మాట్లాడుతూ బీసీలలో దాదాపు 30 శాతానికి పైగా జనాభా కలిగిన ఎంబీసీ కులాలను గుర్తించకపోవడం శోచనీయమని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా,అణిచివేయబడి, నేటికీ దుర్భర దారిద్రాన్ని అనుభవిస్తున్న బీసీల్లోని అత్యంత వెనుకబడిన ప్రతి ఎంబీసీ కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంబీసీ కులాల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఎంబీసీ కులాలైన మంగలి రజక,పూసల, దాసరి, గంగిరెద్దుల, వంశరాజు లాంటి తదితర కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఇవ్వడం జరిగిందని,కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కనీసం ఈ మాత్రం కూడా గుర్తించకపోవడం చిన్న కులాల పట్ల వివక్షను చూపటమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**గరిడేపల్లి, విశాలభారతి:** మండల కేంద్రంలో సోమవారం రోజు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. పశుసంవర్ధక శాఖ వారు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలలో భాగంగా గరిడేపల్లి పశు వైద్యాధికారి సిహెచ్ నాగేంద్ర ఆధ్వర్యంలో ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ పాడి పశువులు ఉన్న ప్రతి రైతు కూడా ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని కోరినారు. సోమవారం ఒక్కరోజే 124 గేదెలకు 4 ఆవులకు టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి నాగేంద్ర తో పాటు రజిత, , సాయి మరియు పాడి రైతులు పాల్గొన్నారు.



## ఉప ఎన్నికల్లో మాదిగలకు అవకాశం కల్పించాలి

- ఇటుక గోపి మాదిగ
- మాదిగల పై వివక్ష కొనసాగుతుందని అవేదన

**సికింద్రాబాద్ కంటోన్మెంట్, విశాలభారతి:**సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మాదిగలు డిమాండ్ చేశారు. 77 సంవత్సరాల స్వాతంత్రంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాదిగలకు రాజకీయ ప్రధాన పార్టీలు చిన్న చూపు చూపుతూ అని చేస్తున్నారని ఇటుక గోపి మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ వివక్షకు పులిస్టాప్ పెట్టాల్సిన అవసరం ఉందని వివరించారు. 50% పై చిలుకు మాదిగలున్న కంటోన్మెంట్ నియోజకవర్గం లో మాదిగ సామాజిక వర్గానికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ ఇచ్చి న్యాయం చేయాలన్నారు. అధికార,ప్రతిపక్ష పార్టీలే కాదు,ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగలకే టికెట్ ఇవ్వాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇటుక గోపి మాదిగ,ఇటుక కిషన్ మాదిగ ,అజీత్, రొట్టెల సునిల్ మాదిగ, మురళి మాదిగ, శివ, శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**కూకట్ పల్లి, విశాలాభారతి:**కూకట్పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్,కూకట్పల్లి డివిజన్ కి చెందిన మేకల మహేష్ ,మరియు వారి మిత్ర బృందం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ సమక్షంలో హస్తం గూటికి చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జీవిఆర్ చొరవతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ కార్యక్రమంలో సీరియల్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, దండుగుల యాదగిరి, మేకల రమేష్, కృష్ణ రాజ్ పుత్, మల్లికార్జున యాదవ్ ,మహేష్ యాదవ్, గోవింద్ గౌడ్, అనిల్, గుండమళ్ళ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**చల్లటి తాగు నీటీ కూలర్ ప్రారంబొత్సవం**

వేసవి తాపం పెరుగుడం తో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు చొరవ చూపారు. చల్లటి తాగు నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయగా కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్ ప్రారంభించారు. కూకట్పల్లి నియోజకవర్గం, బాలానగర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ ఈ వాటర్ కూలర్ ను ఏర్పాటు చేసిన పులి శ్రీకాంత్ గౌడ్, పులి శివ కుమార్ గౌడ్ లకు అభినందనలు తెలిపారు.ఈ వేసవిలో పాదచారుల దాహర్తిని తీర్చడానికి చల్లని నీరు అందించడానికి వాటర్ కూలర్ లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇలాంటి సేవలు అందిస్తూ సేవా చేయడం మన పార్టీ పట్ల ఒక మంచి అభిప్రాయం ప్రజలకు ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, సేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాఘవేంద్ర, కుక్కల రమేష్, నలిని కాంత్ రాము , రాజు, హుస్సేన్ ,నయీమ్, రేష్మ తదితరులు పాల్గొన్నారు



## పదో తరగతి పరీక్షలు సజావుగా జరగాలి

- పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు
- పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

**సూర్యాపేట, విశాలభారతి:** పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ రోడ్ లో గల కాకతీయ హై స్కూల్, వివేక వాణి విద్యా మందిర్ హై స్కూల్ లో ఉన్న పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు రాసే పిల్లలకు ప్రశాంత వాతావరణ కల్పించాలని కలెక్టర్ సూచించారు.మొబైల్ ఫోన్లకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదని, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతే లోనికి పంపాలని, సెల్ ఫోన్ అనుమతించవద్దని ఆదేశించారు. సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు మొత్తం 11943 మంది విద్యార్థులకు గాను 11904 మంది విద్యార్థులు హాజరయ్యారని, 39 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. ఆకస్మికంగా పరిశీలించిన కాకతీయ హై స్కూల్ నందు 140 విద్యార్థులకు గాను 139 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరెండెంట్ సిహెచ్. శ్రీహరి కలెక్టర్ కి వివరించారు. అలాగే వివేక వాణి విద్యా మందిర్ హై స్కూల్ నందు 180 మంది గాను 180 మంది పరీక్షకు హాజరయ్యారని చీఫ్ సూపర్డెంట్ రమణారెడ్డి కలెక్టర్ కు తెలిపారు.



## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**పినపాక, విశాలభారతి** : జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం పినపాక మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పినపాక ఎంపీడీవో రామకృష్ణ,తహసీల్దార్ సూర్య నారాయణ పరిశీలించారు. బయ్యారం గ్రామపంచాయతీ లో గల జడ్పీ ఉన్నత పాఠశాల, పిఎస్ ఈ.బయ్యారం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఏ మాత్రం అలసత్వం వహించినా ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తప్పవని బీఎల్వోలకు సూచించారు. ప్రతి కేంద్రంలో విద్యుత్తు సౌకర్యం, వెలుతురు ఉందా? లేదా? నీటి సౌకర్యం, మూత్రశాలలు ఉన్నాయో? లేవో పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాల కృష్ణ, ఈ బయ్యారం సెక్రటరీ జైపాల్ రెడ్డి, బీఎల్ఓ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**చౌటుప్పల్, విశాలభారతి**: మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామకృష్ణదేవాలయం లో సోమవారం బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు సుర్కంటీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మొదటగా గణపతి పూజ, పున్యావాచనం స్వామివారికి విశేష పంచ మంత్ర అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి సహస్ర పుష్పార్చన ధ్వజారోహణ కార్యక్రమం అనంతరం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, దేవాలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్ బాబు, నాగిళ్ల రామచంద్రం, సుర్కంటి కనకా రెడ్డి ,ఆకుల శ్రీకాంత్,చెవ గోని వెంకటేశం, ఉష్కాగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి

- ఎంపీఓ వెంకటేశ్వరరావు

**పినపాక, విశాలభారతి** : సెక్రటరీలు తమ పంచాయతీ పరిధిలో గల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం పినపాక మండల పరిధిలోని ఈ.బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, మల్లారం, పోట్లపల్లి గ్రామపంచాయతీ లలో ఆయన పర్యటించారు. పొట్లపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కళ్యాణి, సెక్రటరీ సావిత్రితో కలిసి అక్కడ గల నీటి సమస్యను పరిశీలించారు. గ్రామంలో గల బోరు పంపులను పరిశీలించి, వినియోగంలోకి వచ్చే విధంగా చూస్తామని తెలియజేశారు. అనంతరం ఈ బయ్యారం గ్రామపంచాయతీలో స్థానిక సెక్రటరీ జైపాల్ రెడ్డితో కలిసి డ్రైనేజీ నీరు రావడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. సమీపంలో గల వాటర్ ట్యాంకును పరిశీలించారు.



వేసవిలో ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి తాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకట రెడ్డి తెలిపిన సమస్యలపై ఆ గ్రామంలో పర్యటించి గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వారికి తెలియజేశారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతి ఇంటికి తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.



## స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేత

**దేవురుప్పల, విశాలభారతి**: కడవెండి గ్రామంలో శ్రీ వానకొండ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 తేదీ న జరుగు స్వామి వారి కళ్యాణమహోత్సవానికి రావాలిసిందిగా పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన దేవాలయ నూతన కమిటీ బాధ్యులు. ఆహ్వానాన్ని అందించినవారు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ బీటుకూరి సంపత్ కుమారచార్యులు,దేవస్థాన కమిటీ అధ్యక్షుడు పెద్ద రమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు గంగారబోయిన మల్లయ్య,కమిటీ బాధ్యులు, గ్రామస్థులు, తదితరులున్నారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో పోటీకి గజ్జల నగేష్ సిద్ధం

- ఉద్యమకారుడికి అవకాశం ఇవ్వాలని డిమాండ్

**సికింద్రాబాద్, విశాలాభారతి :** కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలలో ఈసారి బిఆర్ఎస్ టికెట్ ను ఉద్యమకారుడు బేవరేజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ కు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గంలోని ఉద్యమకారులు సోమవారం బొల్లారం శ్రీ తోట ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులుకు అసెంబ్లీ టిక్కెట్లు ఇవ్వాలని అమ్మవారిని,కెసిఆర్ ని వేడుకున్నారు, అనంతరం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రభు గుప్తా, రంగా రవీందర్ గుప్తా, మీనా భాస్కర్, రాజేందర్ తదితర ఉద్యమకారులు పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఈసారి కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ గజ్జల నాగేష్‌ను కేటాయిస్తే కచ్చితంగా గెలిపించుకుని తీరుతామని







అన్నారు. ఈసారి ఉప ఎన్నికలు కంటోన్మెంట్లో పోటీ తీవ్రస్థాయిలో ఉంటాయని అలాగే ప్రస్తుతం పార్టీ పరిస్థితులు గమనించి ఉద్యమకారుడికి వారికే టికెట్టును కేటాయించాలని డిమాండ్ చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చనిపోతే వారి కుటుంబంలో కుమార్తెకు ఒకరికి అవకాశం ఇచ్చారని ఈసారి ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలని కూడా కొంతమంది ఉద్యమకారులను చెప్పకనే చెప్పారు. అదేవిధంగా సోదరి నివేదిత కూడా ఈసారి పెద్దమనిషి చేసుకొని గజ్జల నాగేష్ కి అవకాశం కల్పించాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోప్రభు గుప్తా,అరుణ్ యాదవ్, మీనా భాస్కర్, దయామణి, రేపాల వెంకటేశ్వర్, రావుల సతీష్,శ్యాం ప్రసాద్,జంగిల్ రాజు,మురళి యాదవ్,సత్యనారాయణ గౌడ్,సుక్కా రవి, రాజాసింగ్,రాజేందర్ మొదలగు వారు పాల్గొన్నారు.



## సంస్థ అభివృద్ధికి కృషి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మల్ రెడ్డి రాం రెడ్డిని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. రాంరెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడినవారికి తగిన గుర్తింపు తప్పనిసరిగా లభిస్తుందన్నారు. రాంరెడ్డికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మగుడ మాజీ ఎంపీటీసీ మోహన్ నాయక్, లక్ష్మీ నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు శంకర్ నాయక్, శ్రీశైలం నాయక్ , రాము నాయక్, భరత్, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**శాలిగౌరారం, విశాలభారతి:** మండుతున్న ఎండలలో పరీక్షలు రాసే పదవ విద్యార్థులకు ఉపశమనం కలగడానికి చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను శాలిగౌరారం డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ అబ్దుల్ సత్తార్,ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ లు పంపిణి చేశారు. మండలంలోని శాలిగౌరారం జడ్పి స్కూల్, గీతాంజలి స్కూల్, మాదారం జడ్పి స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలలోని 350 మంది ఎస్ ఎస్ ఎస్ విద్యార్థులకు మజ్జిగ ప్యాకేట్లను వారు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలు ముగిసేంతవరకు ప్రతి రోజు విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేసి వారి దాహార్తిని తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ప్రతినిధి బుడిగె శ్రీనివాసులు, బండపెల్లి కొమరయ్య గౌడ్, మాదారం ఎం.పి.టి.సీ నోముల జనార్దన్,బొల్లికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిదాం

- ధరావత్ రవి, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**గరిడేపల్లి, విశాలభారతి**: దేశంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో యువకులు విద్యార్థులు ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి కామల్ల ఉదయ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెల్దండ గ్రామంలో సోమవారం పిడిఎస్యు పి వై ఎల్ రూపొందించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి రవి, కామల్ల ఉదయ్ పాల్గొని భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సభలను ప్రతి గ్రామంలో వాడవాడను నిర్వహించాలని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారు. ఉరితాడును ముద్దాడి అమరులయ్యారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి కామల్ల ఉదయ్, పి వై ఎల్ డివిజన్ నాయకులు వల్లపుదాస్ నరేష్, పి డి ఎస్ యు నాయకులు మహేష్, చరణ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ బూత్ కమిటీల ఎన్నిక

**చౌటుప్పల్, విశాలభారతి**: మండలంలోని వివిధ గ్రామాలలో బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆరెగూడెం గ్రామ భూత్ అధ్యక్షులు గా పిసాటి ఉపేందర్ రెడ్డి, బొంగు వెంకటేష్ గౌడ్ కాట్రేవ్ గ్రామ బూత్ అధ్యక్షులుగా మలిగే వెంకటయ్య గుండ్ల బాబి గ్రామ బూత్ అధ్యక్షులుగా పిసాటి శ్రీకాంత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జి కట్ట కృష్ణ, ఎం తిరుపతిరెడ్డి, మాజీ బూత్ అధ్యక్షులు సామ మహేందర్ రెడ్డి, అనంతుల ఐలయ్య, కడగంచి శంకర్, నందగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికుని ఔదార్యం

**మణుగూరు, విశాలభారతి:** ఓసి 2 డి సి ఎలక్ట్రికల్ సెక్షన్ లో ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తున్న డి వెంకటేశ్వర్లు తమ తాత దాసరి లక్ష్మయ్య జ్ఞాపకార్థం సోమవారం మధ్యాహ్నం మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో నివసిస్తున్న అశ్వాపురం మండలం పరిధిలోని రాయన్నపేట వలస గొత్తి కోయల కుటుంబాలకు 30 మంది యువకులకు దుస్తులు మరియు 60 మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతోపాటు తమ పూర్వీకుల జ్ఞాపకార్థం నిరుపేదలకు దుస్తులు మరియు భోజనాలు ఏర్పాటు చేయటం తన బాధ్యతగా గుర్తెరిగి తన కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నానని అన్ని విధాలుగా సహకరించిన సింగరేణి సేవా సమితి సభ్యులకు ఆయన కృతజ్ఞతను తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగి పీకా శంకర్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ కె సి ఎస్ పి పి మంగయ్య, సామాజిక కార్యకర్త సేవా సమితి సభ్యులు అంగోత్ మంగిలాల్, గ్రామస్తులు భీమయ్య,కుంజా రమేష్, కుమార్, శంకర్, శివ, సురేష్, దేవేందర్,శీను, లక్ష్మీ, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్యాబినెట్ లో బీసీలకు చోటు ఎక్కడ..?

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నేత లింగయ్య యాదవ్

**సూర్యాపేట, విశాలభారతి**: రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో బీసీలకు చోటు దక్కకపోవడం బాధాకరమని, రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో తెలంగాణలో అత్యధిక శాతం ఉన్న మున్నూరు కాపు, యాదవ, ముదిరాజ్ , రజక, విశ్వ బ్రాహ్మణ , కుర్మా , వడ్డెర సామాజికవర్గాలకు చోటు ఎందుకు లేదని, రేవంత్ ప్రభుత్వం లో కనీసం ఒక్కరైనా బీసీ సలహాదారులు ఉన్నారా.. అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ ప్రశ్నించారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో మీడియా తో మాట్లాడుతూ ఒక్కరైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ సలహాదారులు లేకుండా ఎలా నిర్ణయాలు తీసుకుంటారని,కాంగ్రెస్ దే కుటుంబ పాలన అని , ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి,నల్గొండ పార్లమెంటు పరిధిలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా



బీసీలకు ఇవ్వలేదని ఆవేధన వెలిబుచ్చారు. అదేవిధంగా నల్గొండ ఎంపీగా రఘువీర్ కు సీట్ ఇవ్వటమే దీనికి నిదర్శనమని,భువనగిరి పార్లమెంటు అయిన బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని, కాంగ్రెస్ ను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ కూడా బీసీలకు అన్యాయం చేస్తుందని, ఉమ్మడి నల్లగొండ జిల్లా పేరు మార్చి నల్గొండ రెడ్డి జిల్లా అని పెట్టుకోవాలి విమర్శించారు.



## మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలి

- డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య

**కోదాడ, విశాలభారతి**: కాంగ్రెస్ పార్టీకి తొలి నుంచి సేవలందించే వారిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలు వారికి న్యాయం చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పార సీతయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ జబ్బర్ ను రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా వారి నివాసంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించి అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి పాలూరి, సత్యనారాయణ, సైదా నాయక్, వెంకట్రావు, యాకుబ్, చింతలపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా ప్రతిష్ట మహోత్సవాలు

**కోదాడ, విశాలభారతి:** పట్టణంలో పునర్నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మూడవ రోజు సోమవారం యాగశాల వద్ద ఏర్పాటు చేసిన 18 హోమ గుండాల వద్ద దంపతులు యాగ కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితులు తెల్లవారుజాము నుండే విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. రుద్రాభిషేకం, రుద్రహోమం, విశ్వక్సేన పూజ, సుప్రభాతం, ప్రభంతా పారాయణం, వేద పారాయణం, క్షీరాధివాసం వంటి విశేష పూజలు ఘనంగా జరిపారు. పలువురు దంపతులు పూజలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు శ్రీరామచంద్రమూర్తి స్వామి వారు జగన్మోహిని అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మోహిని ఉత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. అనంతరం విమాన శిఖరాలకు జలాభిషేకం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ప్రతిష్టా నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
7
గురువారం,
18.01.2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily


# 'టిల్లు స్క్వేర్' నుంచి 'ఓ మై లిల్లీ' పాట విడుదల



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ 'డీజే టిల్లు' చిత్రంతో సంచలన బ్లాక్‌బస్టర్‌ను అందుకున్నాడు. ఆ సినిమాలో ఆయన పోషించిన టిల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. టిల్లుగా సిద్ధు పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మరిచిపోలేరు. టిల్లు మాటలు, చేష్టలు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఇప్పుడు 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్ గా 'టిల్లు స్క్వేర్' వస్తోంది. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి.. టిల్లుని, అతని చేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచాయి. 'టిల్లు స్క్వేర్' నుంచి ఇప్పటికే విడుదలైన 'టికెటే కొనకుండా', 'రాధిక' పాటలు విశేష ఆదరణ పొందాయి. యూట్యూబ్ లో మిలియన్ల కొద్దీ వ్యూస్ తో సంచలనం సృష్టించాయి. తాజాగా ఈ చిత్రం నుంచి 'ఓ మై లిల్లీ' అనే పాట విడుదలైంది. సోమవారం వారం సాయంత్రం హైదరాబాద్ లోని ఏఎంబీ మాల్ లో అభిమానుల కోలాహలం మధ్య జరిగిన వేడుకలో ఈ పాటను విడుదల చేశారు. అచ్చు రాజమణి స్వరపరిచిన 'ఓ మై లిల్లీ' మెలోడీ సాంగ్ కట్టి పడేస్తోంది. గాయకుడు శ్రీరామ్ చంద్ర తన మధుర స్వరంతో మాయ చేశాడు. సిద్ధు, రవి ఆంథోనీ సాహిత్యం అద్భుతంగా కుదిరింది. తేలికైన పదాలతో లోతైన భావాన్ని పలికించారు. ఇక లిరికల్ వీడియోలో సిద్ధు, అనుపమ మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ.. "ఓ మై లిల్లీ పాట మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. విజయవంతమైన చిత్రానికి సీక్వెల్ కావడంతో ఈ సినిమా మొదలైనప్పుడే ఎంతో బాధ్యత, ఒత్తిడి ఉందని అర్థమైంది. మాకు ఒక మంచి టీం దొరికింది. అందరం కలిసి మంచి అవుట్ పుట్ ని తీసుకొచ్చాము. ఈ చిత్రం మార్చి 29న థియేటర్లలో విడుదల కానుంది. మీ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నాను" అన్నారు.

## 26న మగధీర రీరిలీజ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ ఫ్యాన్స్ అందరికీ ఒక రోజు ముందే పండగ రాబోతుంది. తెలుగు సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసి తెలుగు వాడి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించి, దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందించిన మెగా బ్లాక్ బస్టర్ "మగధీర" చిత్రం మార్చి 26న థియేటర్లలో రీ రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా పంపిణీదారులు శ్రీ విజయలక్ష్మి ట్రేడర్స్ అధినేత యర్రంశెట్టి రామారావు, అరిగెల కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో అత్యధిక థియేటర్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రీ రిలీజ్ చేస్తున్నాం. మమ్మల్ని ప్రోత్సహించి మాకు రీ రిలీజ్ చేసే అవకాశం కల్పించిన మెగా ప్రొడ్యూసర్ శ్రీ అల్లు అరవింద్ గారికి కృతజ్ఞతలు. తెలుగు ప్రేక్షకులు మెగా అభిమానులు ఈ చిత్రాన్ని ఆదరించి మరోసారి ఘన విజయాన్ని అందించి రామ్ చరణ్ కు బర్త్ డే గిఫ్ట్ ఇస్తారని కోరుకుంటున్నాం అన్నారు.



## జీ5లో 'హనుమాన్'ను స్ట్రీమింగ్

తెలుగువారికే కాదు అన్ని భాషల వారికి వైవిధ్యమైన కథలను అందించడంలో ముందు ఉంటుంది ఓటీటీ ప్లాట్ ఫామ్ ZEE5. ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్‌లో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీగా నిలిచిన 'హను-మాన్'ను స్ట్రీమింగ్ చేస్తోంది. వెర్సటైల్ యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో కె.నిరంజన్ రెడ్డి నిర్మాతగా ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 12న విడుదలైన 'హను-మ్యాన్' చిత్రం ఎవరూ ఊహించని సక్సెస్‌ను సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవల్లో రూ.300 కోట్లను అందుకుంది. థియేటర్స్‌లో 'హను-మ్యాన్' సినిమాను ఎంజాయ్ చేసిన ఆడియెన్స్ ఓటీటీలో ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఆసక్తిగా ఎదురు చూడసాగారు. అందరి వెయిటింగ్‌కు జీ5 ఇప్పుడు తెర దించేసింది. ఈ ఎగ్జయిటింగ్ చిత్రాన్ని ఆడియెన్స్‌కు అందిస్తోంది. ప్రపంచంలోనే తొలి సూపర్ హీరో ఎవరంటే వెంటనే వినిపించే పేరు 'హనుమాన్'. కానీ దైవశక్తిని ఎదిరించేలా తాను ఎదగాలని, ప్రజలందరూ తననే సూపర్ హీరోగా చూడాలని భావించిన ఓ వ్యక్తి (వినయ్ వర్మ).. కృత్రిమంగా శక్తిని సంపాదించుకునే పనుల్లో బిజీగా ఉంటాడు. అదే సమయంలో అంజనాద్రి ప్రాంతంలో ఉండే హనుమంతు (తేజ సజ్జ) అల్లరి చిల్లరగా తిరుగుతుంటాడు. తల్లిదండ్రి లేని హనుమంతుని అక్క అంజనమ్మ (వరలక్ష్మి శరత్ కుమార్) అన్నీ తానై హనుమంతుని పెంచి పెద్దచేస్తుంది. ఆ ప్రాంతంలో అన్యాయం చేస్తోన్న గజపతిని ఓ సందర్భంలో హనుమంతు ఆ ఊళ్లో వైద్యం చేయటానికి వచ్చిన డాక్టర్ మీనాక్షి కారణంగా ఎదుర్కోవాల్సి వస్తుంది. మీనాక్షిని హనుమంతు చిన్నప్పటి నుంచి ఇష్టపడుతుంటాడు. గజపతి కారణంగా హనుమంతు ప్రమాదంలో చిక్కుకుంటే అతని ఆంజనేయ స్వామికి సంబంధించిన ఓ అపూర్వశక్తి దొరుకుతుంది. దాంతో అతను ప్రజలకు మంచి చేస్తుంటాడు. చివరకు విషయం విలన్ వరకు చేరుతుంది. అపూర్వ దైవశక్తిని సంపాదించుకోవటానికి ప్రతినాయకుడు ఏం చేశాడు.. అతన్ని మన హీరో ఎలా ఎదుర్కొన్నాడు.. చివరకు ఆంజనేయస్వామి భక్తుడి కోసం ఏం చేశాడనే కథాంశంతో 'హను-మ్యాన్' తెరకెక్కింది. పాన్ ఇండియా బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ వసూళ్లను రాబట్టి రికార్డులను క్రియేట్ చేసిన 'హను-మ్యాన్'..జీ 5లో సరికొత్త రికార్డులను క్రియేట్ చేయటానికి సిద్ధమైంది.



## 'బచ్చలమల్లి' సరికొత్త కథతో డిఫరెంట్ జోనర్ సినిమా

నిర్మాత రాజేష్ దండా



పంపిణీదారుని కంటే నిర్మాతగా ప్రయాణం బాగుందనీ, నచ్చిన కథతో ప్రయాణం చేసే వెసులుబాటు నిర్మాతగా వుందని సక్సెస్ ఫుల్ నిర్మాత రాజేష్ దండా తెలియజేస్తున్నారు. నేను పంపిణీదారుడిగా వున్నప్పుడే సందీప్ కిషన్, అల్లరి నరేష్ నన్ను నమ్మారు. అలా నాతో జర్నీ చేస్తున్నారు. వారితో మరలాసినిమాలు తీయడానికి కారణమదే అంటూ హాస్య మూవీస్ అధినేత రాజేష్ దండా అన్నారు. హాస్య మూవీస్ పతాకంపై పలు సినిమాలు నిర్మిస్తున్నారు. మార్చి 19 న రాజేష్ దండా పుట్టినరోజు. ఈ సందర్భంగా సినిమా నిర్మాణంలోనూ, భవిష్యత్ సినిమాల గురించి పలు విషయాలను పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. స్వామిరారా చిత్రంతో పంపిణీదారునిగా మొదలయి దాదాపు 82 సినిమాలను విడుదల చేశా. ఒక్క క్షణం, నాంది సినిమాలకు సహ నిర్మాతగా పనిచేశా. అనిల్ సుంకరతో ప్రయాణం సాగిస్తూ ఊరి పేరు భైరవ కోన, సామజవర గమన వంటి సినిమాలను నిర్మించా. అవి హిట్ కావడంతో ఈ బర్త్ డే గిఫ్ట్ గా మరో కొన్నిసినిమాలు సిద్ధం చేసుకున్నా. నేను ఇంతకుముందు కూడా చేసినవి స్వంత బేనర్ లోనే. నా కిష్టమైన వారితో నా బేనర్ లో చేయడం చాలా హ్యాపీ. నాంది సినిమా నా జోనర్ సినిమా. బచ్చలమల్లి కూడా నా జోనర్ సినిమా. ఇలా నా కిష్టమైన కథలతో మనుషులతో చేయడం చాలా ఆనందంగా వుంటుంది. దీనికి సుబ్బు దర్శకుడు. 90 దశకంలోని కథ. చాలా ఆసక్తికరంగా వుంటుంది. కథ ప్రకారం సహజమైన లొకేషన్లలో తీయాలని అన్నవరం, తుని చుట్టు పక్కల విలేజ్ లలో షూటింగ్ చేస్తున్నాం. మే 10 నుంచి సాగే సింగిల్ షెడ్యూల్ లో సినిమా పూర్తి చేస్తాం. ఇక్కడ ఒక్కటే కొలమానం. సినిమాలు బాగా ఆడుతున్నాయి కనుక బిజినెస్ జరుగుతుంది. ఇంతకంటే పెద్ద నిర్మాతలు చిన్న నిర్మాతలు అనే తేడాలేదు. ఒకరకంగా పంపిణీదారునిగా వున్న అనుభవం చాలా వరకు ఉపయోగపడుతుంది. కాన్సెప్ట్ పరంగా చూసుకుంటే కొత్తగా వుండే పాయింట్ తో వెళ్ళాలన్నదే నా పాలసీ. అలాంటి కథలతోనే భైరవ కోన, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, సామజవరగమన వంటి సినిమాలు తీయగలిగాను.

# 29 న తలకోన విడుదల



అక్షర క్రియేషన్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్ రెడ్డి ( చేవెళ్ల) నిర్మాతగా అప్సర రాణి ప్రధాన పాత్రలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ "తలకోన" . ఈ చిత్రం అన్ని హంగులు పూర్తి చేసుకుని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సంద్భంగా చిత్ర నిర్మాత శ్రీదర్ రెడ్డి మాట్లాడుతూ... క్రైమ్ థ్రిల్లర్ తో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఉండబోతోంది. అయితే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలే కాదు అందులో ఇంకో కోణం కూడా ఉటుందని, అదే విదంగా పాలిటిక్స్, మీడియాను సైతం మిక్స్ చేసి చూపించడం జరుగుతుంది. అంతే కాకుండా ప్రకృతిలో ఏమేమి జరుగుతాయో తెలిపే ప్రయత్నం కూడా చేసాము. అందుకు తగ్గ టీమ్ ను, టెక్నికల్ టీమ్ కూడా సినిమాకు తీసుకోవడం జరిగింది. అలాగే థ్రిల్లింగ్ సస్పెన్స్ తో మార్చి 29 న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను" అన్నారు . దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ.. అప్సర రాణీ నటించిన వెరైటీ స్టోరీ ఇది . షూటింగ్ "తలకొనలో అద్భుతంగా జరిగింది. మా సినిమా తప్పక విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను." అన్నారు .



## రాజముండ్రి పరిసరాల్లో "1920 భీమునిపట్నం"



కంచర్ల ఉపేంద్ర అపర్ణాదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం "1920 భీమునిపట్నం".. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వంలో ఎస్.ఎస్.ఎల్.ఎస్. (SSLS) క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఈ చిత్రం చిత్రీకరణ రాజముండ్రి పరిసరాల్లో జరుపుకుంటోంది. ఈ మధ్యనే రామోజీ ఫిలింసిటీలో షూటింగ్ ను ప్రాంభించుకుని, అక్కడే పది రోజులపాటు చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రం యూనిట్ రాజముండ్రికి వెళ్లి, అక్కడి పరిసరాల్లో హీరో,హీరోయిన్ల మధ్య వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, "రాజమండ్రిలో కూడా పది రోజుల పాటు షూటింగ్ జరుపుతాం. . హీరో, హీరోయిన్ల పై గోదావరి నేపథ్యంలో సన్నివేశాలను తీయడం జరుగుతోంది. ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. కథాను సారం సంగీతం, ఫోటోగ్రఫీ చిత్రానికి ప్రాణంగా నిలుస్తాయి. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతాన్ని అందిస్తుండటం ఓ హైలైట్. రాజముండ్రి తర్వాత విశాఖపట్నం, అరకు, ఊటీలలో కూడా చిత్రీకరణ జరుపుతాం" అని చెప్పారు. దర్శకుడు నరసింహ నంది మాట్లాడుతూ, "భారత స్వతంత్ర పోరాట నేపథ్యంలో చక్కటి భావోద్వేగాల మధ్య నడిచే కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. పాత్రలన్నీ సహజసిద్ధంగా ఉంటాయి. నిజ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రేరణగా తీసుకుని ఈ సినిమా చేస్తున్నాం.

## 50 సెకన్లు .. రూ.5 కోట్లు...

లేడీ సూపర్ స్టార్ రేంజ్ ఈమధ్య కాలంలో చిన్న స్టార్స్ కూడా పెద్ద మొత్తంలో పారితోషికం తీసుకుని ర్షియల్ యాడ్స్ లో నటిస్తున్నారు. ఈమధ్య కాలంలో చిన్న స్టార్స్ కూడా పెద్ద మొత్తంలో పారితోషికం సుకుని కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్నారు. కానీ నయతార మాత్రం కమర్షియల్ యాడ్స్ కి చాలా అరుదుగా ఓకే చెబుతూ ఉంటుంది. ఈ మధ్య కాలంలో కొత్తగా కమర్షియల్ యాడ్స్ కి నో చెబుతూ వచ్చిన నయనతార ఎట్టకేలకు ఒక యాడ్ కి ఓకే చెప్పింది. కోలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న మాచారం ప్రకారం తాజాగా నయనతార ఒక కమర్షియల్ యాడ్స్ లో నటించేందుకు ఓకే చెప్పింది. కేవలం 50 సెకన్ల యాడ్ లో కనిపించేందుకు గాను ఏకంగా రూ.5 కోట్ల పారితోషికంను కుంటున్నట్లుగా సమాచారం అందుతోంది. ఏడాది పాటు ఆ కంపెనీకి సంబంధించిన ప్రమోషన్ లో నతార ఫోటోలు మరియు వీడియోల్లో నయనతార కనిపించబోతుంది. యాడ్ చిత్రీకరణ ఇప్పటికే భం అయ్యిందని తెలుస్తోంది. లేడీ సూపర్ స్టార్ గా సౌత్ ఇండియన్ భాషల్లో అన్నింట కూడా మంచి జ్ ను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. నయనతార తో యాడ్ చేస్తే అది తమిళం, తెలుగు మరియు యాళ, కన్నడ భాషల్లో కూడా ప్రసారం చేయవచ్చు. అందుకే అయిదు కోట్ల పారితోషికంను ఇచ్చి మరీ నటింపజేసినట్లుగా సమాచారం అందుతోంది. త్వరలోనే తెలుగు లో ఈ అమ్మడు ఒక సినిమా చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.